
వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 26, ఆగస్టు 2024 16 పేజీలు

## ఎమ్మెల్యేలు పార్టీ మారితే పదవి రద్దు చేయాలి



2లో.. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

# మన్యంలో మరణ మృదంగం



2 లో..

జ్వరాల గుప్పిట్లో చిగురుటాకుల్లా వణుకుతున్న పల్లెలు

వింత జ్వరాలు అంటూ భయాందోళనలో ప్రజలు

జికా వైరస్‌గా అనుమానాలు వ్యక్తం చేస్తున్న వైద్య నిపుణులు..

డబ్బులు కట్టించుకొని విగతజీవిగా ఉన్న బిడ్డను అందజేశారన్న గిరిజనుడి ఆవేదన పట్టేది ఎవరికీ..?

ములుగు క్రైమ్, ఆగస్టు 24, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో డెంగ్యూ, మలేరియా జ్వరాలు విజృంభిస్తున్నాయి. రోజురోజుకు జ్వరాలు పెరుగుతుండటంతో పదుల సంఖ్యలో పేద ప్రజలు తమ ప్రాణాలు కోల్పోతున్నారు. దీంతో జిల్లా, మండల, గ్రామ స్థాయిలో తీవ్ర భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. జ్వరాలతో ఆసుపత్రులు నిండుతున్నాయి. ప్రతిరోజు మండల కేంద్రములోని ప్రభుత్వ ఆసుపత్రిలో 100 నుండి 150 ఔట్ పేషంట్స్ వస్తున్నారు. అంటూ వైద్యుల వెల్లడి మండల కేంద్రంలోని ప్రయివేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ తగ్గక పోవడంతో వందల కిలో మీటర్ల దూరంలో వున్న ఎంజీఎం, ప్రైవేటు ఆసుపత్రిలో చేరి జేబులు ఖాళీ చేసుకున్నా ప్రాణాలు కాపాడులేకపోతున్నామని ప్రజలు కన్నీరు మున్నీరవుతున్నారు.

# గుప్పుమంటున్న గంజాయ్



2 లో..

పల్లెల్లో గంజాయి గుప్పు గుప్పు..!

అక్రమ అడ్డాలతో గుట్టు చప్పుడు కాకుండా విక్రయాలు...

గంజాయి అరికట్టేది ఎప్పుడు అంటున్న ప్రజలు

మాటువేసి గంజాయి విక్రయదారులకు పోలీసులు చెక్...

ములుగు క్రైమ్ (వెంకటాపురం), ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంతంలో రోజు రోజుకు గంజాయి అక్రమ క్రయ విక్రయాలు సరిహద్దులు దాటి హద్దు మీరుతున్నాయి. పల్లెల్లో రోజు రోజుకు గుప్పుమంటున్నాయి. గంజాయి మత్తుపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని గర్వపడే మన సమాజం గంజాయి మత్తుకు చిత్తవుతున్న యువకుల భవిష్యత్తుపై మదన పడుతుంది. దేశ పురోగతికి పురుడు పోయాల్సిన యువత గంజాయి మత్తులో అసాంఘీక కార్యకలాపాలకు తెరలేపి కటకటాల పాలవుతున్న సందర్భాలు కనబడుతున్నాయి.

## బీసీలు ఏకమై హక్కుల సాధనకై పోరాడాలి



16లో..

ఆప్‌కి బార్ బీసీ సర్కార్ సకారం కోసం కొట్లాడుదాం

బీసీలు ఏకతాటిపైకి రావాలి

సూరజ్‌యాదవ్, తీన్మార్ మల్లన్న, బండ ప్రకాష్

ప్రభాతవార్త– సుబేదారి: సమాజంలో వెను కబడిన బీసీలు హక్కుల సాధన కోసం ఏకమై ఏకతాటిపైకి రావాలని బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్‌యాదవ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్‌లు అన్నారు. ఆదివారం కాజిపేట ప్యారడైజ్ ఫంక్షన్‌హాల్‌లో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం

## కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త : కష్టసుఖాలను సమభావంతో స్వీకరిస్తూ, స్థితప్రజ్ఞతతో ముందుకు సాగాలని ద్వాపర యుగమైనా, కలియుగమైనా, సర్వకలాల్లోనూ శ్రీకృష్ణుడు చూసిన బాట సదా ఆచరణీయమణి ధర్మాన్ని రక్షించడమే శ్రీకృష్ణ పరమాత్ముని సందేశం అని నేటి సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న నేటి ప్రపంచానికి శ్రీకృష్ణ పరమాత్ముని కార్యాచరణ, తాత్వికత...



16లో..

## తెలంగాణ ఉద్యమ నిర్మాతలకు ఘన నివాళి



16లో..

హన్మకొండజిల్లాబ్యూరో– ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో హన్మకొండ చౌరస్తాలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహం దగ్గర తెలంగాణ ఉద్యమ నిర్మాతలు గద్దరన్నకు బియ్యాల జనార్ధన్‌రవుకు జయశంకర్ సార్‌కు ఓరుగల్లు ...

# మన్యంలో మరణ మృదంగం

మొదటి పేజీ తరువాయి

**ఒకే రోజు ఒకే గ్రామంలో యువతి, యువకుడు మృత్యువాత :**

ములుగు జిల్లాలోని ఏజెన్సీ మండలం అయిన వెంకటాపురం మండల పరిధిలోని బర్లగూడెం గ్రామంలో ఆలం రూప (22) హైదరాబాద్‌లోని ఒక ప్రయివేట్ ఆసుపత్రిలో నర్స్‌గాపని చేస్తోంది. తన తల్లిదండ్రులు ఇద్దరికీ కీళ్ళ నొప్పులతో కూడిన జ్వరం వచ్చింది. లేవలేని స్థితిలో ఉన్న తనను భద్రాచలం ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తల్లిదండ్రులు చెప్తున్నారు. అక్కడ జ్వరం తగ్గ పోవడంతో తను పని చేస్తున్న హాస్పిటల్‌లో జాయిన్ చేసి వైద్యం చేపిస్తు ఉండగానే తన కూతురు చనిపోయినట్లు తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే గ్రామానికి చెందిన పాయం వెంకటేశ్వర్లు (25) జ్వరంతో మూడు రోజులుగా బాధ పడుతూ మృత్యువాత పడ్డాడు. కన్నాయిగూడెం, మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం మండలాల్లో డెంగ్యూ, మలేరియా పాజిటివ్ కేసులు జనాలను బెంబేలెత్తిస్తున్నాయి. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య జ్వరాలతో ఊరు, వాడ మొత్తం బిక్కు బిక్కు మంటు రోజు గడుపుతున్నారు. ప్రజలు ఏ చిన్న జ్వరం వచ్చిన గ్రామాల్లోని ఆర్ఎంపి డాక్టర్ల దగ్గరికి పరిగెత్తుతున్నారు. అక్కడ రెండు రోజులు ముందులు వాడిన తగ్గక పోవడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరుతున్నారు.

**ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ముకుంటున్న వైనం :**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో జ్వరాలు తగ్గకపోవడంతో అక్కడి నుంచి జిల్లా కేంద్రంలోని పెద్ద ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేపించుకోవడానికి ఉన్న ఆస్తులు అమ్ముకుంటున్నారు. ఈ విష జ్వరాలా భారిన పడి ఇప్పటికే నెల రోజుల వ్యవధిలో పదుల సంఖ్యలో ప్రాణాలు వదలడంతో మన్యంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇలా జ్వరాలతో చనిపోవడంతో కుటుంబాల్లో విషాదఛాయలు అలుము కుంటున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న జ్వరాలను దృష్టిలో ఉంచుకొని వైద్య అధికారులు, కలెక్టర్ వెంటనే స్పందించి ప్రత్యేకమైన హెల్త్ క్యాంపులు పెట్టి, ఏజెన్సీ గ్రామాల్లో బ్లీచింగ్ పౌడరు చల్లడం, డ్రైనేజి మురుగు కాలువలు శుభ్రం చేపించాలని ప్రజలు వేడుకుంటున్నారు. నిలిపిన మురుగు నీళ్ళలో ఆయిల్ బాల్స్ వేయాలని, ఈ విధంగా చేయడం వల్ల ఈ వ్యాధుల భారి నుండి ప్రజలను కొంత మేరకు కాపాడుకునే అవకాశం ఉంటుంది.

**కీళ్ళ నొప్పులకు జికా వైరసే కారణమా..?**

జ్వరం వచ్చే ముందు ఒళ్ళునొప్పులు రావడం సర్వ సాధరణం కానీ ఈ మధ్య కాలంలో వచ్చే నొప్పులు ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి జ్వరాలు దోమకాటు కారణంగా వస్తాయి. కానీ కీళ్ళ నొప్పులు అనేవి ఉండవని వైద్యులు చెప్పున్నారు. ప్రజలను అంతగా పట్టి పీడిస్తున్న కీళ్ళ నొప్పులకు జికా వైరసే కారణమా అనే అనుమానాలు కూడా వైద్య నిపుణులు వ్యక్తపరుస్తున్నారు. బ్రెజిల్‌కు చెందిన చిన్నారులు ఇద్దరికీ పుట్టకతోనే తల్లి నుండి జికా వైరస్ సంక్రమించినట్లు 2018 లో ఆ దేశం వెల్లడించింది. తర్వాత భారత్‌లోని జైపూర్‌లో కూడా ఈ వైరస్ కారణంగా జికా ఫీవర్స్ రావడం మనం గమనించాము. కానీ అనూహ్యంగా తెలంగాణ రాష్ట్రంలో అవే లక్షణాలతో జ్వరాలు రావడం ఆందోళనకు గురి చేస్తోంది. ఏడిస్ జాతి దోమ కాటు ద్వారా ఈ జ్వరం వస్తున్నట్లు వైద్య నిపుణులు చెప్తున్నప్పటికి ప్రభుత్వం వాటి నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టక పోవడంతో ప్రజలు మరింత ఆందోళన చెందున్నారు.

ప్రభుత్వం, వైద్య అధికారులు ప్రజా ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టకపోవడం ఈ మరణాలకు కారణం అని తెలుస్తోంది. ప్రతియేటా సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ముందస్తుగా దోమల యాంటీ లార్వా పిచికారి చేయడం. ప్రతి శుక్రవారం డ్రైడే, డ్రైడే క్రమబద్ధంగా చేయడం డ్రైనేజీ వ్యవస్థను బాగుపరచడం చేయాలి. నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం లాంటి విధానాలు అనుసరించి ఉంటే సీజనల్ వ్యాధుల భారీ నుండి ప్రజలను కాపాడే అవకాశం ఉండేది అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య అధికారి మన్యంలో అత్యవసర ఆరోగ్య పరిస్థితి కల్పించి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

**డబ్బులు కట్టించుకొని విగతా జీవిగా ఉన్న బిడ్డను అందజేశారు. ఆలం కన్నయ్య...**

**జ్వరంతో మృతి చెందిన ఆలం రూప తండ్రి...**

మారుమూల ప్రాంతంలో జీవిస్తున్న మాకు జ్వరాలపై, ఇండ్ల దగ్గర పరిసరాలను ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలో అధికారుల అవగాహన కల్పించడం లేదు. చదువు లేని మాకు ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తితే ఏమి చేయాలో కూడా తెలియని పరిస్థితిలో బతుకుతున్నాం. ప్రభుత్వ ఆసుపత్రికి పోయిన, ప్రైవేటు దావకానకి పోయిన వాళ్లు చెప్పేదే మాకు వేదం. అనారోగ్య సమస్యలు ఎందుకు తలెత్తుతున్నాయో వాళ్ళు పూర్తిగా మాకు చెప్పడం లేదు. పెద్ద డాక్టర్లు ఎప్పుడొస్తున్నారో, ఎక్కడికి వస్తున్నారో కూడా మాకు



తెలవడు. ఏదైనా గట్టిగా ఇబ్బంది అయితే భద్రాచలం, ఏటూరునాగారం, ములుగు, వరంగల్ హాస్పటలకు అప్పుచేసి పోతున్నాం. అయినా వచ్చిన రోగం తగ్గి ఇంటికి పోతామనే నమ్మకం లేదు. ఆ జ్వరం.. ఈ జ్వరం అంటూ అప్పనంగా అందినకాడికి మా పైసలు దోసుకుంటున్నారని ఆలం కన్నయ్య అన్నారు. తమ కుమార్తె ఆలం రూపకి మూడు లక్షల రూపాయల దారపోసిన ప్రాణాలు నిలుపుకోలేకపోయామని ఆవేదన చెందారు. హైదరాబాద్ ఆస్పత్రిలో తమ కుమార్తె చనిపోయిన డబ్బులు కట్టించుకునే విగతా జీవిగా ఉన్న తమ బిడ్డను తమకు అప్పగించారని కన్నీటి పర్యంతం అయ్యారు.

**గొడవర్తి నర్సింహమూర్తి ములుగు జిల్లా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు :**

ప్రభుత్వం ప్రజారోగ్యం పైన దృష్టి సారించాలి. అనవసరం అయిన పథకాల మీద పెట్టె వ్యయాన్ని వైద్యం పైన ఖర్చు పెట్టాలి. హెల్త్ బడ్జెట్ కేటాయింపు అరకొరకగా జరిగింది. ప్రజలు విష జ్వరాల భారిన పడి చనిపోతుంటేప్రభుత్వం చోద్యం చూస్తోంది. ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేయడం ప్రజా ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోంది. గ్రామీణ ప్రభుత్వ వైద్యం నాసిరకంగా ప్రజలకు అందుతోంది. గ్రామీణవైద్య సదుపాయాలు మెరుగు పర్చాల్సిన అవసరం ఉంది.



## ఎమ్మెల్యేలు పార్టీ మారితే పదవి రద్దు చేయాలి

**కాంగ్రెస్‌తో ఐక్యత ఉన్నా సమస్యలపై పోరాటం**

**హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చొద్దు**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**

ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీకి మారే ఎమ్మెల్యేల పదవిని తక్షణమే రద్దు చేసే విధానం రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేలు పార్టీ మారితే చట్టంలో ఉన్న లొసుగులతో అనర్హత విషయం ఎళ్ల తరబడి నానుతున్నదని, పార్టీ మారితే వెంటనే పదవి రద్దు చేయాలన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలను మోసం చేసినందుకు క్రిమినల్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ అస్తిత్వ పోరాటం చేస్తున్నదని పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మార్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపు వల్ల గతంలో నష్టపోయినందున కాంగ్రెస్ పార్టీ కూడా వాటిని ప్రోత్సహించవద్దన్నారు. ఇటీవల అసెంబ్లీలో సరైన విధంగా చర్యలు జరగడం లేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పర వాగ్వివాదానికే సమయం సరిపోతున్నదని అన్నారు. రెండు పార్టీలు నిర్మాణ పద్ధతులలో మాట్లాడకుండా గందరగోళం సృష్టించి సమయం వృదా చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌పై వ్యతిరేకత కారణంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని సకాలంలో నెరవేర్చే దిశగా సాగాలన్నారు. నేటికి ఫీజు రాయంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు, గ్రామపంచాయతీలలో పనులకు పెండింగ్ బిల్లులు తదితర సుమారు 70వేల కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉందని, అలాగే సాకులు చెప్పకుండా అర్హులందరికి రుణమాఫీ వర్తింప జేయాలని, ప్రభుత్వం రూ. 31వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి మూడు విడుతల్లో రూ.18.540 కోట్లు మాత్రమే మాఫీ చేశారని అన్నారు. రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికులందరికి కనీస వేతనాలు అమలు చేయాలని ఆ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో సామాన్యుల ఇండ్లు కూలగొట్టవద్దన్ని, దశాబ్దాల నుండి నివసిస్తున్న వారికి అనుమతులు ఇచ్చిన అధికారులు చర్యలు తీసుకోవాలని హైడ్రా వలన పేదలకు నష్టం జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎన్.బాలమల్లేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయసారథి, జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, షేక్ బాష్‌మియా, ఎన్.అశోక్‌స్టాలిన్, మండల సదానలక్ష్మి నాయకులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి, కే.వెంకటరమణ, యేషబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గుప్పుమంటున్న గంజాయ్

మొదటి పేజీ తరువాయి

గంజాయి కదా అని దమ్ము కొడితే.. ఎన్నో అనర్థాలకు దారి తీసిన సంఘటనలు సజీవ సాక్ష్యంగా కనబడుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన వలసవాదులు వారు గంజాయిని సేవించడమే కాకుండా స్థానిక యువకులకు కూడా అలవాటు చేయడంతో గంజాయి సేవించుకుంటూ, గూడేల గల్లీలో ఎటు వైపు చూసినా గంజాయి సేవిస్తూ భీభత్సాలకు పాల్పడుతూ.. గల్లీ గల్లీలు గంజాయి కేంద్రాలుగా మారుతున్నాయి. అడ్డదారిలో అక్రమ సంపాదనకు తరలిపోయిన కొంతమంది యువకులు ముఠాలుగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి పలు వాహనాల్లో చాకచక్యంగా గంజాయిని రవాణా చేసుకొని భద్రాచలం కేంద్రంగా వెంకటాపురం, వాజేడు ప్రాంతాల్లో అడ్డాగా చేసుకొని చిన్న ప్యాకెట్లుగా ధర రూ. 100 నుండి రూ. 200 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం నిర్మానుష్యంగా ఉన్న మారుమూల ప్రాంతాలను ఎంచుకొని గంజాయిని సిగరెట్లలో ఖాళీ ప్లాస్టిక్ డబ్బాలలో పెట్టుకుని సేవిస్తున్నారు. ఇలా సేవించిన వారు తమను తాము మరిచి ఏం చేస్తున్నారో స్పృహను మరిచిపోతున్నారు. చీకటి వ్యాపారానికి కొత్త పుంతలు తొక్కుతూ పోలీసులకే సవాల్ విసురుతున్న అక్రమార్కులపై పోలీసులు ఉక్కు పాదం మోపుతూనే ఉన్నారు. పోలీసులకు చిక్కి గంజాయి కేసులో పట్టుబడినవారు. అనుచరులను అప్రమత్తం చేసి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అనతి కాలంలోనే గంజాయి వ్యాపారంపై డబ్బులు దండిగా సంపాదించవచ్చనే ఆశతో ఎంతోమంది ఈ వ్యాపార మార్గాన్ని ఎంచుకొని తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గంజాయిని విక్రయిస్తూ కొందరు దళారులు మూడుపువ్వులు ఆరు కాయలుగా సొమ్ము చేసుకుంటూ జేబులు నింపుకుంటున్నారు. గంజాయిని సేవించిన యువత మాత్రం సమాజానికి సంఘం విద్రోహక శక్తులుగా మారుతున్నారు. ములుగు జిల్లా పోలీస్ బాస్ గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నా.. అధికారులు కల్లుగప్పి జిల్లాలో యదేచ్ఛగా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ప్రజల నుంచి వినబడుతున్నాయి.

ఈ క్రమంలోనే వెంకటాపురం పోలీసులు సుమారు లక్ష రూపాయల విలువగల గంజాయిని 24.08.2024 నాడు మాటు వేసి వెంకటాపురం మండల పరిసర ప్రాంతాల్లో పట్టుకున్నారు. భద్రాచలంకి చెందిన ముగ్గురు వ్యక్తులు రెండు బైకులపై గంజాయి తీసుకొని భద్రాచలం వైపు నుండి చర్ల మీదుగా వెంకటాపురంకు వచ్చి ఇక్కడ అవసరమైన వ్యక్తులకు గంజాయి అమ్ముతారని నమ్మదగిన సమాచారం, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వెంకటాపురంలోని శివాలయం సెంటర్‌కు వెళ్ళి మాటువేసి వేచి చూస్తుండగా సాయంత్రం సమయంలో భద్రాచలం వైపు నుండి రెండు బైకులపై ముగ్గురు వ్యక్తులు వెంకటాపురం వైపు వస్తుండగా అనుమానంతో వారిని పట్టుకొని వారి వద్ద దొరికిన బ్యాగ్, తెల్లని సంచిని తనిఖీ చేయగా ఆ బ్యాగ్, తెల్లని సంచిలో గంజాయి లభించటంతో, వారిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ నిందితులు చింత నాగేందర్ ప్రసాద్, గోగుబాక గ్రామం, తిరువీధుల ప్రవీణ్ నెల్లిపాక గ్రామం, కనకం దుర్గా నరపసాద్ నెల్లిపాక గ్రామం, యటపాక మండలం, అల్లూరు సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నివాసులుగా గుర్తించారు. వారి వద్ద మొత్తంగా గంజాయి 3 కేజీల 695 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 92,375/- రూపాయలు ఉంటుందని పోలీసులు తెలియజేశారు. వీరిపై కేసు నమోదు చేసి వెంకటటాపురం సిఐ బందారు కుమార్ విచారణ చేపట్టారు.

పట్టుబడిన నిందితుల వద్ద నుండి స్వాదీనం చేసుకున్న సొత్తు




వివరములు 3 కేజీల 695 గ్రాముల గంజాయి, టి.యస్.28యఫ్ 0692 నెంబర్ గల పల్సర్ బైకు, ఎపి29యం 5837 నంబర్‌గల స్పెండర్ ప్లస్ బైక్, వివో స్మార్ట్ మొబైల్ ఫోన్ 01, రియల్‌మీ స్మార్ట్ మొబైల్ ఫోన్ 01 స్వాధీనపరుచుకున్నారు.

**యువత చెడు వ్యవసనాలకు బానిస కావొద్దు...**

**బందారు కుమార్, సిఐ. వెంకటాపురం..**

ఈ సందర్భంగా సిఐ బందారు కుమార్ మాట్లాడుతూ.. యువత చెడు వ్యసానాలకు బానిసలై తమ యొక్క బంగారు భవిష్యత్తు పాడు చేసుకోవద్దని, గంజాయి వంటి మత్తుపదార్థాలు సరఫరా చేసిన, సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయికి సంబంధించిన ఎటువంటి సమాచారమైన పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ బందారు కుమార్, ఎస్ఐలు కొప్పుల తిరుపతి, గోదా రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

## ముగిసిన ఎంసిపిఐయు శిక్షణా తరగతులు



*గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎంసిపిఐయు డిమాండ్ చేసింది. గూడూరు మండల కేంద్రంలో రెండు రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగుతుల ముగింపు సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు డిమాండ్ చేసారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పాలని, మహబూబాబాద్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని, మున్నేరు, పాకాల, ఆకేరు, వట్టె వాగులపై ఎత్తిపోతల పథకాలు మంజూరు చేసి పైపులైన్ల ద్వారా చెరువులు, కుంటలను నింపాలని, కొత్తగూడ-గంగారం మండలాల మధ్య ఉన్న పంది పంపుల వాగుపై మినీ రిజర్వాయర్ నిర్మించి వేలాది ఎకరాలకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తీర్మానించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్న వారందరికీ పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరలేదని, డాటా ఎంట్రీలో జరిగిన పొరపాట్ల కారణంగా చాలా మంది ధరఖాస్తుదారులు సదరు పథకాల ద్వారా లబ్ధి పొందలేక ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని సమావేశం ఆరోపించింది. ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి స్కీములు వర్తింపజేయాలని డిమాండ్ చేసింది. శిక్షణాతరగతుల మగింపు సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శులు కంచ వెంకన్న, నూకల ఉపేందర్, గూడూరు, కొత్తగూడ, కేసముద్రం మండల కార్యదర్శులు బందెల వీరస్వామి, ఎడ్లపల్లి రమేష్, ఎస్‌కె సలీం, జిల్లా నాయకులు మారం నర్సింహారెడ్డి, కటకం బుచ్చిరామయ్య, ఈసం రామయ్య, గుండగాని సత్తయ్య, వేల్పుల వెంకన్న, నాగలి రాములు, దారావత్ రమేష్ పాల్గొన్నారు.

# కార్యకర్తల ధర్నాగా మారిన రైతు ధర్నా

## -ప్రభుత్వానికి చిప్ప చేతికిచ్చిన బిఆర్ఎస్

## -పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



*పరకాల, ఆగస్టు 25, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన రైతు ధర్నాలు కాస్త పూర్తిగా కార్యకర్తల ధర్నాలుగా మారిపోయాయని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. ధర్నాలో రైతులు ఎవరు పాల్గొనలేదన్నారు. ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రతిపక్ష నిరసన కార్యక్రమాలకు ఏమాత్రం స్పందన లేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరించినా, అనైతిక రాజకీయాలతో రైతులను తప్పుదారి పట్టించి మోసం చేస్తూ రాజకీయా లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు. మరికొద్ది రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ఉన్న ప్రతిపక్ష హోదా కోల్పోవడడం ఖాయమని దీన్ని ప్రజలు గమనిస్తున్నారి అన్నారు. ఖమ్మంలో రైతులకు బేడీలు వేయించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. బిఆర్ఎస్ నేతలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కుల లేదన్నారు. మార్కెట్ ఇంటెన్సీ ఫండ్ ఇప్పిస్తానని, రైతులకు బోనస్ చెల్లిస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపన పోలేదని, ఇది బిఆర్ఎస్ నాయకుల మోసపూరిత తప్పుడు వాగ్ధానాలు అని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల లోపు ఉన్న రుణమాఫీని అమలు చేసి తీరామని అన్నారు. రైతులకు రుణమాఫీ విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతుల వివరములు సరిచేసి వారికి రావలసిన రుణాలను మాఫీ చేయించుటకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్హత ఉన్న ప్రతి రైతుకి రుణమాఫీ చేస్తామని,, వీలైనంత త్వరలో అర్హత మేరకు రైతులకు రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చారన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు డిజైన్ లోపంతో, నాణ్యత లోపంతో నిర్మించడం వలన ఉపయోగం లేకుండా పోయిందని నాగేశ్వరరావు ఈఎస్‌సి చెప్పిన రిపోర్టు నిదర్శనం అనాఉ. కేసిఆర్ హరీష్‌రావు ఆదేశాల మేరకు వారి సొంత ప్రయోజనాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేశారన్నారు. కేసిఆర్ స్వయం పాలన పేరుతో పది సంవత్సరాల కుటుంబ పాలన చేశారని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన అనుయాయులకు దోచిపెట్టారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఇబ్బందికరమైన క్లిష్ట పరిస్థితులలో కూడా ఆర్థిక క్రమశిక్షణ ద్వారా వెసులుబాటులను పెంపొందించుకుంటూ ప్రతి నెల 7వేల కోట్ల అప్పులు చెల్లిస్తూ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేరుస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడానికి కొంచమైనా నైతికత ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుస్తూ అప్పులు చెల్లిస్తూ ఇచ్చిన హామీలను అంచలంచలుగా నెరవేరుస్తున్నారు. ప్రజలతో ఎన్నికైన కేసిఆర్ ప్రభుత్వం మెగా ఎల్ అండ్‌టి కంపెనీకి దోచిపెట్టారన్నారు. రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్లకు పైగా అప్పుల పాలు చేసి 49 వేల కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయన్నారు. రాభోయే ఏ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి కనీసం సింగిల్ డిజిట్ డిపాజిట్ కూడా రాదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చివరగా మిగిలేది కేసిఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవిత మాత్రమేనని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. త్వరలో అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు విశ్వాసంతో ఉన్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో మొలుగూరి బిక్షపతి, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మాజీ ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత, మాజీ జడ్పిటిసి పాడి కల్పనాదేవి, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు రాజిరెడ్డి, గోనాథ్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా... బైలెల్లినాదో..

## -ఘనంగా పోచమ్మ బోనాల జాతర



*పరకాల, ఆగస్టు 25, ప్రభాతవార్త*

పోచమ్మ దేవత బోనాల ఉత్సవాలు పరకాల మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణ ప్రజలు ఇంటి నుంచి భోనాలు ఊరేగింపుగా తీసుకొని పోతురాజుల ఆటపాటలతో అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా వేయికండ్ల బోనం, ఘటాల ఊరేగింపుగా తీసుకువచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. చిన్నా పెద్ద అన్న తేడా లేకుండా పోచమ్మదేవాలయానికి తరళివచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు.

## మెటీరియల్ అందజేసిన ఏసిపి



*పరకాల, ఆగస్టు 25, ప్రభాతవార్త*

తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారిన పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్‌కు అండగా నిలబడ్డారు. హన్మకొండ జిల్లా కమలాపురం మండల కేంద్రానికి చెందిన ఆశ్రిత్ తల్లిదండ్రులను కోల్పోయిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని మానవీయ కోణంతో స్పందించి అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ అశ్రిత్‌కు చదువుకు సంబంధించిన మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్ కుటుంబ సభ్యురాలు కొలిపాక భవాని తదితరులు పాల్గొన్నారు.




## ఇద్దరు విద్యుత్ ఉద్యోగుల సస్పెన్షన్

*గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త*

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన మండలంలోని ఇద్దరు విద్యుత్ ఉద్యోగులను ఆ శాఖ ఉన్నతాధికారులు విధుల నుండి సస్పెండ్ చేసారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని భూపతిపేట సమీపంలో విద్యుత్ స్థంభంపై తీగలు సరిచేసే పనులు చేస్తున్న సీతానాగారం శివారు భూక్యదస్రుతండాకు చెందిన గుగులోతు భిక్కు అనే రైతు విద్యుద్ఘాతానికి గురై తీవ్రంగా గాయపడిన సంఘటన ఈనెల 23న జరిగిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై ఈనెల 24న ఆ గ్రామాన్ని సందర్శించిన విద్యుత్‌శాఖ డిఇఇ విజయ్, ఎడిఇ కవితలు జరిగిన సంఘటనపై విచారణ జరిపారు. కాగా సబ్‌స్టేషన్ నుండి ఎల్‌సి తీసుకొని రైతును స్థంభం ఎక్కించిన ఎఎల్‌ఎం భాస్కర్‌ను, సబ్‌స్టేషన్‌లో ఆ సమయంలో విధులు నిర్వహించిన ఆపరేటర్ యాకస్వామిని సస్పెండ్ చేస్తూ చర్యలు తీసుకున్నారు. విచారణ అనంతరం మహబూబాబాద్ డిఇఇ విజయ్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు గూడూరు ఎడిఇ కవిత ప్రభాతవార్తకు తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం



*కేసముద్రం, ఆగస్టు 25, ప్రభాతవార్త*

మండలంలోని విలేజి కేసముద్రంకు చెందిన ఆటో డ్రైవర్ మలిశెట్టి సురేష్ తండ్రి వీరయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వీరయ్య మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అంత్యక్రియల నిమిత్తం తనవంతు సాయంగా రూ.8వేలు కుటుంబ సభ్యులకు అందజేసారు. ఆయన వెంట అశోక్, రవి, వెంకన్న, రాంబాబు, సోమన్న, కళాధర్, నాగన్న, రబ్బాని, గుంశావలి పాల్గొన్నారు.

## విహెచ్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలి

*కేసముద్రం, ఆగస్టు 25, ప్రభాతవార్త*

వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఈనెల 28న జిల్లాలోని అన్ని మండలాల్లో విజయవంతంగా జరుపుకోవాలని ఆ సంఘం రాష్ట్ర కోకన్వీనర్ పొలెపాక శంకర్ కోరారు. కేసముద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఆదివారం నిర్వహించిన విహెచ్‌పిఎస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘం ఆవిర్భవించి 17 సంవత్సరాలు పూర్తయిందని, దివ్యాంగులకు చెల్లించే ఆసరా పెన్షన్ల మొత్తాన్ని పెంచడంలో విహెచ్‌పిఎస్ కృషి ఉందని అన్నారు. అంతేకాకుండా అనేకమంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, సబ్సిడీ రుణాలు, ఇళ్ల స్థలాలు సాధించుకున్న ఘనత కూడా విహెచ్‌పిఎస్‌కు ఉందన్నారు. ఈ సమావేశంలో పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్‌ను పరామర్శించిన దొమ్మాటి

*పరకాల, ఆగస్టు 25, ప్రభాతవార్త*

మాదారం పిఎసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి తండ్రి నల్లెల్ల రాజయ్య మృతిచెందగా ఆదివారం టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య నల్లెల్ల రాజయ్య ప్రార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్నెం తిరుపతిరెడ్డి, బొజ్జం రమేష్, పాడి ప్రతాప్‌రెడ్డి, అముదాలపల్లి విక్రమ్‌రెడ్డి, మల్లేష్, మున్సిపల్ కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్, పసుల రమేష్, బొచ్చు జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్ పర్యటనకు కోటగుళ్ళలో భారీ ఏర్పాట్లు

**-కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు**

**-విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు మరమ్మతులు**

**-ఏర్పాట్లను పర్యవేక్షించిన డిఎల్‌పిఓ వీరభద్రం**

**-ఈనెల 27న కోట గుళ్ళను సందర్శించనున్న గవర్నర్**



*గణపురం, ఆగష్టు 25, ప్రభాతవార్త*

ఈనెల 27న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గణపురం మండల కేంద్రంలో ఉన్న శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను సందర్శించనున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా మూడు రోజులపాటు చారిత్రక కట్టడాలను సందర్శించనున్నారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. 27న మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు ములుగు జిల్లా రామప్ప, జయశంకర్ జిల్లా గణపురం మండలం కోటగుళ్లలో గవర్నర్ పర్యటన కొనసాగనుంది. గవర్నర్ పర్యటనను పురస్కరించుకొని అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా కోటగుళ్ళలో పారిశుద్ధ్య పనులు రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు మరమ్మతులు చేయడంతో పాటు ట్రాన్స్‌కో ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో చెట్లను తొలగిస్తున్నారు. డిఎల్‌పిఓ వీరభద్రం, ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నాయి. అదేవిధంగా గవర్నర్ పర్యటనలో భాగంగా ఆయన ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటనున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు హరిచంద్రరెడ్డి, విజేందర్, హేమంత్, రాకేష్ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఐవైసీ సభ్యత్వం ముమ్మరం


*మహాముత్తారం, ఆగష్టు 25, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి, పోలారం, గ్రామాల్లో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు, ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ మండల అభ్యర్థి జాటోత్ వంశిరాజ్ ఆధ్వర్యంలో, గ్రామంలో యువకులతో ఐవైసీ సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యువజన కాంగ్రెస్ ఐవైసీగా పోటీ చేస్తున్న వారిని 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గలవారు ఆమూల్యమైన ఓటుతో జాటోత్ వంశిరాజ్ మహాముత్తారం యూత్ కాంగ్రెస్ (అభ్యర్థి) సీరియల్ నెంబర్-01, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, (అభ్యర్థి) బల్మూరి వెంకట్, సీరియల్ నెంబర్-11, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి, అభ్యర్థి సీరియల్ నెంబర్-43, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, బొంకూరి అవినాష్, (అభ్యర్థి) సీరియల్ నెంబర్-02, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నూకల కమల్, (అభ్యర్థి) సీరియల్ నెంబర్-06, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ (అభ్యర్థి) సీరియల్ నెంబర్-03 వారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గాదె రవీందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్, రవికుమార్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

*కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త*



శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని నేడు గారేపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని గారేపల్లి యాదవ సంఘం అధ్యక్షులు తొట్ల శ్రీశైలం యాదవ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9గంటలకు గారెపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో పూజ కార్యక్రమాలు, శ్రీకృష్ణుని రథోత్సవం, ఉట్టికొట్టే కార్యక్రమం, మహ అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. కావున సకాలంలో భక్తులందరే విచ్చేసి దేవుని సేవలో పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పూసాల రాజేంద్రప్రసాద్

*కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త*



రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మంథని నియోజకవర్గంకు చెందిన పూసాల రాజేంద్రప్రసాద్‌ని ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లు ప్రకటించారు. నియమాకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డికి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డిలకు ధన్యవాదములు తెలయజేస్తున్నట్లు తెలిపారు. ఓబీసీ మోర్చా అన్ని కార్యక్రమాలలో పాల్గొంటు బీసీ కులాలను చైతన్య పరుస్తూ బిజెపి పార్టీలో చేర్చుకుంటు బిజెపి పార్టీ అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తానని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని తెలియజేస్తున్నట్లు తెలిపారు. నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీపరివార్ యోగ ఆధ్వర్యంలో జాతీయ సేవరత్న అవార్డు గ్రహీత కొట్టే సతీష్‌కు సన్మానం

*కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని స్థానిక బిఎల్ఎం గార్డెన్‌లో ఆదివారం శ్రీ పరివార్ యోగ సాధన శిబిర బ్రహ్మ ఉపదేశంలో భాగంగా హనుమకొండ, నర్సంపేట, రేగొండ, పాలకుర్తి, గొర్లవీడు, మహాదేవపూర్, కాటారం, భూపాలపల్లి నుండి వచ్చిన యోగా సాధకుల సమక్షంలో కాటారం మండలకేంద్రానికి చెందిన స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ జాతీయ సేవరత్న అవార్డు గ్రహీత కొట్టే సతీష్‌ని శ్రీ పరివార్ యోగ సాధన బాపుజీలు స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాపూజీలు రామ్ బాపూజీ, సదానందం బాపూజీ, శ్రీనివాస్ బాపూజీ, మాధవచారి బాపూజీ, శంకర్ బాపూజీ, వంశీ బాపూజీ, గోపాల్ బాపూజీ, వనిత మాతాజీ, అధిక సంఖ్యలో సాధకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన ఖమ్మం చంద్రయ్య మరణించగా వారి కుటుంబానికి ఎర్రగుంటపల్లె గ్రామ పెద్దలె, యువకులు ఏకమై రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాపల్లె మాకుటుంబం అనే నినాదంతో గ్రామస్థులు ఏకమై మృత కుటుంబానికి ఉపక్రమించారు. ఎర్రగుంటపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*చిట్యాల, ఆగష్టు 25, ప్రభాతవార్త*



పరకాల మండలం కౌకొండ గ్రామానికి చెందిన మంద ప్రియాంక భర్త సంతోష్ గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందాడు. ప్రియాంక మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 2009-10 పదవ తరగతి చదువుకుంది, తన స్నేహితులు ఆమె కుటుంబాన్ని ఆదుకునేందుకు ఉపక్రమించారు. ఈమేరకు మృతుడు సంతోష్ సంవత్సరీకము సందర్భంగా 50కిలోల బియ్యం, రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో కటుకూరి సునీల్, దాసారపు సృజన్, మాటూరి లవన్, కుషన్ బాబు, కటుకూరి రాజేందర్, పుల్ల రమేష్, గోపగాని నరేష్, కట్టగాని నవీన్, సునీత, కనకం కళ్యాణి, సుప్రీత, మమత, దీపిక, రమాదేవి, అశ్విని, శరత్, హరీష్, రజనీకర్ తదితరులు ఉన్నారు.

## సెప్టెంబర్ 1నుండి జాతీయ పశుగణన

**-జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గోపాలకృష్ణ మూర్తి**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 21వ జాతీయ పశుగణన ఈసంవత్సరం సెప్టెంబర్ 1నుండి డిసెంబర్ 31వరకు అన్ని గ్రామాలు, మండలాల్లో పశుగణన పశు సంవర్ధక శాఖ వారు చేపట్టడం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గోపాలకృష్ణ మూర్తి తెలిపారు. కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి పశువులు, గొర్రెలు, మేకలు, పెంపుడు కుక్కలు మరియు ఇతర పశువుల వివరాలు సేకరిస్తారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రేపటి నుండి ఉదయం 10గంటలకు కలెక్టరేట్‌లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి శిక్షణ కార్యక్రమానికి సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు.

## 28న మల్లీఖార్జున స్వామి ద్వారం అలంకరణ ప్రారంభం

*కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని నస్తూర్‌పల్లి గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో ఈనెల28 బుధవారం ఉదయం 11:18నిమిషాలకు నూతన ద్వారం(దర్వాజ) అలంకరణ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ ఆదివారం ప్రకటనలో పేర్కొంది. కావున గ్రామ పెద్దలు గుడి నిర్మాణానికి పెద్ద మనసుతో స్వచ్ఛంధంగా విరాళాలు అందజేసిన దాతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

ఆటో డ్రైవర్ల కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది గుడిమళ్ళ రవికుమార్ అన్నారు. మధ్యాహ్నం హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆరు లక్షల మంది ఆటో డ్రైవర్లు, వారి కుటుంబాలు ఆర్థికంగా ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్నందున వారిని తక్షణం ఆర్థికంగా ఆదుకోవాలని, అందుకు తక్షణం ఆటో డ్రైవర్లకు ప్రతి ఏటా రెండు లక్షల ప్రకటించాలని, ఆటో డ్రైవర్లు సంక్షేమ కోసం రూ.వెయ్యి కోట్లతో ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లు ఐక్యంగా పోరడాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టియు అనుబంధ సంఘం మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఉయ్యాల ప్రవీణ్, బీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి హబీబ్, జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జరిపోతుల రవికుమార్ పాల్గొన్నారు.

## వెనుకబడిన వర్గాల అస్థిత్వ ప్రతిరూపం మండల్

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 25 (ప్రభాతవార్త) :*



దేశంలో అత్యధిక జనాభా గల వెనుకబడిన వర్గాల అస్థిత్వ ప్రతిరూపమే బిందేశ్వర ప్రసాద్ మండల్ అని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు అభిప్రాయం వ్యక్తంచేశారు. కేయూ క్రాస్‌రోడ్‌లో మండల్ 106వ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించిన సందర్భంగా డా.శేషు మాట్లాడుతూ మండల్ కమిషన్ సిఫారసు మేరకే కేంద్ర ప్రభుత్వ విద్యా ఉద్యోగాలలో ఇతర వెనుకబడిన తరగతులకు 27శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయని, వెనుకబడిన తరగతుల సమగ్ర అభివృద్ధి కోసం మండల కమిషన్ తన రిపోర్ట్‌లో 40సిఫారసులు చేస్తే ఈ రెండు దశాబ్దాల కాలంలో కేవలం రెండు సిఫారసులను మాత్రమే అమలులోకి తెచ్చి మిగతా 38సిఫారసులను కేంద్రంలో ఏపార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అమలు చేయకపోవడం వలన వెనుకబడిన తరగతులకు అన్యాయం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని, కేంద్రంలో వెనుకబడిన తరగతులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. బీసీ నాయకులు డా.రమేష్, డా.కుమారస్వామి, కొమురయ్య, చిన్నల యశ్వంత్ యాదవ్, వేణు, చారి వినయ్, రాజేష్, సదానందం, లింగమూర్తి, డేనియల్, శ్రవణ్, విజయ్‌లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన రిజిస్ట్రార్

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 25 (ప్రభాతవార్త) :*



విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్ వాకాటి కరుణ అనుమతులతో విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో విశ్వవిద్యాలయంలోని ఇతర ప్రాంతాలలో టాయిలెట్, వాష్‌రూం, రెస్ట్‌రూమ్‌ల నిర్మాణ పనులకు ఆదివారం రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి భూమిపూజ చేశారు. యూనివర్సిటీలో మొత్తం పది టాయిలెట్ బ్లాక్‌లు, ఒక్కోటి రూ.10.50లక్షలతో నిర్మాణం చేపడుతున్నట్లు, వీటిలో యూనివర్సిటీ లైబ్రరీలో 3, యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో రెండు, స్పోర్ట్స్ బోర్డులో రెండు, లేడీస్ హాస్టల్‌లో ఒకటి, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో రెండు చొప్పున ఉన్నట్లు, ప్రతీ బ్లాక్‌లో ఒక వాష్ బేషిన్ తోపాటు ఇతర ఏర్పాట్ల వివరాలను అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంజనీరింగ్ రామయ్య, లైబ్రరీ అసిస్టెంట్‌లు తేజావత్‌జావేర్, ఇజాక్, ప్రభాకర్, రవిశంకర్, బిల్డింగ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిర్యానీ సెంటర్లలో ఎస్ఐ తనిఖీలు

*తరిగొప్పుల, ఆగస్టు 25 (ప్రభాతవార్త) :*

బిర్యానీ సెంటర్లలో మద్యం సేవించడానికి అనుమతులు లేవని ఎస్ఐ అయ్యల శ్వేత తెలిపారు. మండలకేంద్రంలోని పలు బిర్యానీ సెంటర్లలో ఆదివారం ఎస్ఐ తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ బిర్యానీ సెంటర్లలో మద్యం సేవించడానికి ఎటువంటి అనుమతులు లేవన్నారు. కాదని నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టరీత్యా వారిపై కేసునమోదు చేయడం జరుగుతుందని బిర్యానీ సెంటర్ల నిర్వాహకులను ఎస్ఐ ఈసందర్భంగా హెచ్చరించారు. తనిఖీలో పోలీస సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు పిల్లలకు ప్రోత్సాహకాలు

*భీమదేవరపల్లి, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :*



భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన ఎం.సి.ఆర్.సి. రైతుల పిల్లలకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఆదివారం రోజున ఎం.సి.ఆర్.సి. అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా సంఘ సభ్యులైన రైతుల పిల్లలకు ఎంసెట్ 2023 మొదటి సంవత్సరం మెడిసిన్, డెంటల్, ఫార్మాడి, ఇంజనీరింగ్, బిఫార్మసీ, బిఎస్సీ అగ్రికల్చర్, హార్టికల్చర్, నర్సింగ్ లాంటి ఉన్నత విద్యను అభ్యసించే రైతు పిల్లలకు గత 2008 విద్యా సంవత్సరం నుండి 2023 12 18 విద్యార్థిని విద్యార్థులకు మెడిసిన్ డెంటల్ ఫార్మా డి 20 వేల రూపాయలు, ఇంజనీరింగ్, బిఫార్మసీ, అగ్రికల్చర్, హార్టికల్చర్, నర్సింగ్ విద్యార్థులకు 15 వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామని ఇప్పటివరకు 1,01,43,500లు అందజేశామని ఈ విద్యాసంవత్సరం 82 మంది విద్యార్థులకు 12 లక్షల 50 వేల ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశామని అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎం.రామిరెడ్డి, ఉపాధ్యక్షులు కదారి ఆదాం, సంఘ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

*భీమదేవరపల్లి, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :*



మేజర్ గ్రామ పంచాయతీ ముల్కనూర్‌లో పోచమ్మ బోనాల పండుగ మహిళలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున శ్రావణ మాస సందర్భంగా ప్రతి గ్రామ ఇలవేల్పైన పోచమ్మకు బోనాల మొక్కులు చెల్లించి తమ కోరికలు తీర్చాలంటూ బోనాలతో పాటు టెంకాయ పసుపు కుంకుమ హారతి ఇచ్చి పోచమ్మ తల్లిని వేడుకుంటారు.. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పోచమ్మ బోనాల పండగ మహిళలందరూ డప్పు చప్పులతో ఘనంగా నిర్వహించుకుంటారు.

## బీపీ మండల్ జయంతి ఉత్సవం

*భీమదేవరపల్లి, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :*



బీపీ మండల్ 106వ జయంతి బీసీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ నాయకుడు యదులాపురం తిరుపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల బీసీ ఎస్సీ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశంలో వెనుకబడిన తరగతులు ఆశాజ్యోతి బీసీ రిజర్వేషన్లన్న పితామహుడు సంఘసంస్కర్త బిందేశ్వరి ప్రసాద్ మండల్ బీహార్ రాష్ట్రంలో జన్మించి సంపన్న యాదవ జమిందార్ కుటుంబంలో జన్మించినప్పటికీ ఉన్నత చదువులు చదివి బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరికతో బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లను ఇవ్వాలని 1952లో బీహార్ శాసనసభకు ఎన్నికై పార్లమెంటుకి ఎన్నికయి ముఖ్యమంత్రి అలంకరించి రాజ్యాంగ రక్షణ ఫలాలను బీసీలకు దక్కాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదించిన గర్జించి కేంద్ర ప్రభుత్వంలో ఇరవై ఏడు శాతం రిజర్వేషన్లు సాధించిన పితామహుడు అని కొనియాడారు.




## ఓరుగల్లు కళలకు పుట్టినిల్లు : ఏనుగుల రాకేష్‌రెడ్డి

### అంబేద్కర్ భవన్‌లో ఘనంగా పీఎస్పి కళానిలయ ప్రథమ వారోత్సవాలు

*ప్రభాతవార్త- సుబేదారి:*




ప్రతిష్టాత్మక పేరున్న ఓరుగల్లు కళలకు పుట్టినిల్లని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ భవన్‌లో పీఎస్పి కళానిలయ ప్రథమ వారోత్సవాలు హంటర్ రోడ్డులో గల పిఎస్‌పి కళా నిలయాన్ని పిల్లల మర్రి సతీష్ పుష్పలతలు ప్రారంభించారు. ఈ పీఎస్‌పి నిలయంలో గత ఏడాది కాలంలో పిల్లలకు శాస్త్రీయ నాట్యంతో పాటు, కరాటే, యోగాజ్, హిందుస్థానీ సంగీతం, విస్టర్న్ డ్యాన్స్, స్కెటింగ్, వంటి కళలను నేర్పించడానికి ఎంతగానో కృషి చేస్తున్నారు. పీఎస్‌పి కళా నిలయ వ్యవస్థాపకులు వారి చిన్నారులు సాయి ప్రియ, శివప్రియలకు కూచిపూడి శాస్త్రీయ నృత్య సంగీత కళలపై ఉన్న మక్కువతో ప్రారంభించనట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ఓరుగల్లు కళలను పుట్టినిల్లని అలాంటి మన ప్రాంతంలో కళలను కాపాడటం కోసం పీఎస్‌పి వారు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.కాకతీయుల కళలను ఎంతగానో ప్రాధాన్యం ఇచ్చారని పేరిణి శివతాండవం వంటి కళలను పురుడు పోసారని కొనియాడారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని భవిష్యత్ తరాలకు మన వారసత్వ సంపద అయిన కళలను అందించాలని అందుకు ఇలాంటి వేధికలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఓరుగల్లులోని ప్రతి పౌరుడు మన ఓరుగల్లు గత వైభవం, మన ప్రాంత విశిష్టత ఔన్నత్యం ఉగ్గు పాలతో నేర్పించాలని అన్నారు. యువత పాశ్చాత్య పోకడలకు ఆకర్షితులైన ఈ నేపథ్యంలో కళలకు ప్రాధాన్యతను ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పీఎస్పి వారు చేస్తున్న కృషికి ఎటువంటి సహాయ సహకారాలు తోడ్పాడు అందించడానికైనా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

## నేటి ఓబీసీల రిజర్వేషన్ ప్రధాత బీపీ మండల్

### - కేయూ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడి

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 25 (ప్రభాతవార్త) :*

నేటి ఓబీసీల రిజర్వేషన్ ప్రధాత బీపీ మండల్ అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ బీసెసెల్, మహాత్మా జ్యోతిరావుఫూలే సెంటర్ ఫర్ రిసెర్చ్ అండ్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సెల్ సంచాలకులు డా.ఆకుతోట శ్రీనివాసులు అధ్యక్షతన పరిపాలన భవన ప్రాంగణంలో బీపీ మండల్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యోగులు, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ముందుగా బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, యూనివర్సిటీ ఇంజనీర్ పొన్నాల రామయ్య, డా.కోలాశంకర్, తేజావత్ జావేర్, విశ్రాంత ఆచార్యులు ఆచార్య వి.రవీందర్, ఆచార్య కె.సుధాకర్‌తోపాటు ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

బహుజనులను చైతన్య పరుచాలి

బహుజన వికాస్ వేదిక చైర్మన్ ఈర్ల సాగర్

జిల్లా సాధన సమితి ముంజాల బిక్షపతి గౌడ్

రాష్ట్ర కమిటీ సభ్యులు గోల్కొండ బుచ్చన్న

**ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డు ఉద్యోగుల సంఘం భవనంలో బహుజన వికాస్ వేదిక అవగాహన సదస్సు గోల్కొండ బుచ్చన్న సభా అధ్యక్షతన ఆదివారం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా కమిటీ అధ్యక్షులుగా మోతె రమేష్ ప్రధాన కార్యదర్శిగా రాగుల శంకర్ నలు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన వికాస్ వేదిక చైర్మన్ ఈర్ల సాగర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బహుజన వికాస్ వేదిక సామాజిక చైతన్య కార్యక్రమాలు చేసుకుంటూ సమాజాన్ని మేల్కొల్పుతూ బాధ్యతాయుతమైన వ్యవస్థ నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ముఖ్యంగా వ్యక్తిత్వ వికాసాన్ని కూడా పెంపొందించడం అవసరమని, సామాజిక పోరాటాలు చేస్తూనే ఆర్థికపరమైన ఎదుగుదలే సమాజ ఎదుగుదల అని తెలియజేశారు. ములుగు జిల్లా ప్రాంతంలో బహుజన వికాస్ వేదిక నిర్వహణ అవసరం ఉందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు




తెలియజేస్తూ సామాజిక బాధ్యత కోణంలో అందరు పనిచేయాల్సిన నేటి యువత పైన ఉందని అన్నారు. జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, ఉద్యమాలకు నెలవైన ములుగు గడ్డమీద ఇలాంటి మహనీయుల ఆశయాలతో కూడిన సంఘాలు పనిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజనులకు రాజ్యాంగ అవసరాలను తెలియపరుస్తూ సాంస్కృతిక చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోల్కొండ బుచ్చన్న, నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు మోతె రమేష్, ప్రధాన కార్యదర్శి రాగుల శంకర్, ఉపాధ్యక్షులు తద్దల రాజేందర్, కోశాధికారి అన్నాడీ అశోక్, ములుగు గద్దర్ పోలేపాక యాకయ్య, బుసికొండ రవీందర్, కక్కెర్ల ఐలయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా విశ్వనాథ్

బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలి

బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

*ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా అధికార ప్రతినిధిగా ములుగు పట్టణానికి చెందిన సూర్యదేవర విశ్వనాథ్ ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన బిజెపి జిల్లా కార్యకర్తల సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షుడు బలరాం సిరికొండ ముఖ్య అతిథిగా హాజరయ్యా. రాయల్ ప్లాజా లో జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశంలో జిల్లాలోని సభ్యత్వ నమోదు కార్యక్రమంపై చర్చ కొనసాగింది. హిందుత్వవాదిగా, హిందు సంరక్షణ సమాజ సేవా కార్యక్రమాలను ఎన్నో నిర్వహించి బిజెపిలో చురుకుగా పాల్గొంటున్న స్యూదేవర విశ్వనాథ్ ను బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నుకున్నారు. సూర్యదేవర విశ్వనాథ్ బాల్యం నుండి స్వయం సేవక్ గా విద్యార్థి దశలో అఖిల భారతీయ విద్యార్థి



పరిషత్ ఏబీవిపి విద్యార్థి నాయకునిగా పనిచేస్తూ, రాష్ట్ర నాయకత్వంలో పనిచేసిన అనంతరం బిజెపిలో ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శిగా రెండు పర్యాయాలు బాధ్యతలు నిర్వహిస్తూ మండల ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి భూపాలపల్లి ములుగు జిల్లా కార్యదర్శిగా, వెంకటాపూర్ మండల ఇంచార్జీగా, వివిధ బాధ్యతలు చేపట్టి పార్టీకి ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ రోజు ములుగు జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర నాయకత్వం తన సేవలను గుర్తించి జిల్లా అధికార ప్రతినిధిగా గుర్తించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, ఈ క్రమంలో జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, రాష్ట్ర నాయత్వానికి, ములుగు జిల్లా నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ సీజన్‌లో మారేడుగొండ చెరువుకు మరమ్మతులు లేనట్లేనా ?





నిధుల మంజూరుకు నోచుకోని మారేడుగొండ చెరువు

మంత్రి సీతక్క చల్లని చూపుకు నోచుకోని రైతులు

ఖరీఫ్, రబీ రెండు పంటలు నష్టపోయిన రైతులు

మారేడుగొండ ఆయకట్టులో అంతా నిరుపేద రైతులే

మంత్రి సీతక్క దృష్టి పెడితే నిధులు మంజూరవుతాయి

లక్ష్మీదేవిపేట మారేడు గొండ చెరువు ఆయకట్టు రైతులు

మత్స్య సహకార సంఘం లక్ష్మీదేవిపేట కమిటీ, సభ్యులు

**వెంకటాపూర్, మార్చి 12, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట శివారులో ఉన్న మారేడు గొండ (బూర్గుపేట) చెరువు మరమ్మతులు ఈ సంవత్సరం లేనట్లేనని తెలుస్తుంది. దీనితో ఆయకట్టు రైతులతో పాటు, మత్స్య సహకార పారిశ్రామిక సంఘంలో ఉన్న సుమారు 200 కుటుంబాలు నష్టపోతున్నారు. ఖరీఫ్, రబీ సీజన్‌లో పంటలు నష్టపోయిన రైతులు మంత్రి డా.సీతక్క తలుచుకుంటే మారేడు గొండ చెరువు మరమ్మతు అవుతుందని ఆయకట్టు రైతులు అంటున్నారు. అక్కా చెరువు మరమ్మతులు చేపట్టి తమను ఆదుకోవాలని ఆయకట్టు రైతులు సీతక్కను వేడుకుంటున్నారు. జూలై 2023 వ సంవత్సరంలో కురిసిన అతిభారీ వర్షాలకు చెరువు కట్టకు పలుచోట్ల గండ్లు పడి చెరువులోని నీరంతా బయటకి వెళ్ళిపోయింది. కొంత మంది ఆయకట్టు రైతులు ఖరీఫ్ సీజన్‌కు దుక్కులు సిద్ధం చేసుకోగా మరికొంత వరినాట్లు సైతం వేశారు. చెరువు తెగిపోవడంతో దుక్కికి సిద్ధమైన పంట భూములు కొట్టుకుపోయి నిస్సారమయ్యాయి. కొంత మంది రైతుల వేసుకున్న వరినాట్లు కొట్టుకుపోయి తీవ్రస్థాయిలో ఆయకట్టు రైతులు నష్టాలపాలయ్యారు. చెరువు తెగిపోగా అప్పటి ప్రభుత్వం పాలకులు, అధికారులు వచ్చి అక్కడి పరిస్తితులను చూసి, రైతులను బాధితులను పరామర్శించారు. వీలైనంత త్వరలో కట్టకు మరమ్మతులు చేపడతామని హామీలు ఇచ్చారు. నీటిపారుదల అధికారులు రూ. 3 కోట్ల 50 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పెండింగ్‌లో పడిపోయింది. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం, ఖజానాలో డబ్బులు లేకపోవడంతో ఇంతవరకు నిధులు మంజూరు కానట్లు తెలిసింది. అయితే అప్పటి నుండి ఇప్పటి వరకు రైతులు రెండు పంటలు (ఖరీఫ్, రబీ) నష్టపోయారు. ఇప్పటి వరకు మారేడు గొండ చెరువు మరమ్మతుకు నిధులు మంజూరు కాకపోవడం, వర్షాకాలం ఇంకా 2 నెలల సమయం మాత్రమే ఉండటంతో ఈ సీజన్‌కు చెరువు మరమ్మతు జరిగి రైతులకు ఖరీఫ్ పంటకు సాగునీరందుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి కట్టకు మరమ్మతులు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. జిల్లా మంత్రి డా. సీతక్క మారేడు గొండ చెరువు మరమ్మతుకు నిధులు మంజూరు చేయించి ఆదుకోవాలని ఆయకట్టు రైతులు వేడుకుంటున్నారు.




# కేసిఆర్‌ను కలిసిన రెడ్కో మాజీ చైర్మన్

*ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును రెడ్కో చైర్మన్, బిఆర్ఎస్ సోషల్ మీడియా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ ఏరువా సతీష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం కేసిఆర్‌ను కలిసి ఆశీర్వదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి కేసిఆర్‌కు పూల మొక్కను అందజేశారు. కేసిఆర్ కు అత్యంత సన్నిహితుడు అతని ప్రియశిష్యుడు సతీష్‌రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. కాగా ములుగు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ శీలం మధు ఏరువా సీతష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మందకృష్ణను కలిసిన టిఎంఎంఎస్ఎం నాయకులు

*చిట్యాల రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:*



ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 30ఏళ్ళుగా ఎస్సీ వర్గీకరణ కోసం జాతిని ఏకం చేసి నిరంతరం చేసిన ఫలితంగానే ఎస్సీ వర్గీకరణను సుప్రీం కోర్టు ఏడుగురితో కూడిన జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాన్నిస్తూ తీర్పునిచ్చిన నేపథ్యంలో తెలంగాణ మాదిగ మహాసంఘం ముంబాయి (టిఎంఎంఎస్ఎం) రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోళ్ళ లక్ష్మణ్ఆధ్వర్యంలో ఆసంఘం నాయకులు ఆదివారం మందకృష్ణ మాదిగను హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం నుండి బతుకుదెరువు కోసం ముంబాయికి వలస వెళ్ళిన మాదిగ కులస్తులకు మహారాష్ట్రలోనూ కుల ధృవీకరణ పత్రాలను జారీ ప్రక్రియలో రిజర్వేషన్‌ల అమలు చేసేందుకుగాను కృషి చేయాలని వారు కోరారు. ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన మందకృష్ణ మాదిగ పోరాటాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గంగదొల్ల రాజారామ్, నల్లూరి బాబు, నాగెల్ల దేవానంద్, పాలిమెర దశరథ, మేకల హన్మంతు, దివాకర్, సుదర్శన్, తిమ్మయ్య, వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిట్యాల రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రూపని రవి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో రవి కుటుంబా నికి ఆర్థిక చేయూతనందించేందుకు అతడి స్నేహితులు ముందుకు వచ్చారు. వారంతా కలిసి సేకరించిన రూ. 60వేలు నగదును మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్య క్రమంలో స్నేహితులు జన్నపాల శ్రీను, పాకాల సత్యనారాయణ, చెరుకు వెంకన్న, రవి, రాజు, స్వామి, పరమేష్, రమేష్, బాబు, స్వామి, గణేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలి

**ములుగు జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి**

*గోవిందరావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయకుండా జిల్లా విద్యాశాఖాధికారి ఏక పక్షంగా తన ఇష్టానుసారంగా నిబంధనలు ఖాతరు చేయకుండా టీచర్ల సర్దుబాటు ప్రక్రియకు మళ్ళీ తెరలేపారని. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మ్యూచ్యువల్ సర్దుబాట్ల పేరుతో అవినీతి అక్రమాలకు పాల్పడటం ఈ జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేకంగా కనబడుతుందని, ఈ అక్రమ సర్దుబాట్లను వెంటనే రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి ములుగు జిల్లా శాఖ డిమాండ్ చేశారు. బదిలీలు పదోన్నతుల్లో జరిగిన అక్రమాలపై పుంఖాను పుంఖాను పుంఖాలుగా కథనాలు వచ్చిన తనపై ఎలాంటి చర్యలు లేవనే ధీమాతో జిల్లా విద్యాశాఖాధికారి రూల్స్ అతిక్రమణ పరంపరను యధేచ్ఛగా కొనసాగిస్తున్నారని యుఎస్‌పిసి ఆరోపించిందని వెంకటాపూర్ మండలంలోని ఎంయూపిఎస్ నారాయణపూర్‌లో ఉన్న ఉపాధ్యాయున్ని తాడ్వాయి మండలం లోని ఎంపీపీ ఎస్ గోనెపల్లికి గోనెపల్లి ఉపాధ్యాయున్ని నారాయణ పూర్‌కు అలాగే ఏటూరునాగారం మండలం చిన్న బోయినపల్లి, ములుగు మండలంలోని రామ్ నగర్ తండా ఉపాధ్యాయుల పరస్పర సర్దుబాట్లు ఏ



నిబంధనల ప్రకారం చేశారో తెలియజేయాలని జిల్లా విద్యాశాఖాధిగారిని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి హేతుబద్ధంగా సర్దుబాట్లు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు చాపబాబు, జిల్లా నాయకులు వాసుదేవ రెడ్డి, గన్‌రెడ్డి ఆదిరెడ్డి, హల్కర్ సమ్మయ్య, రేగా నరేంద్ర కుమార్ చంద్రారెడ్డి, సూర్య తదిరతరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదును విజయవంతం చెయ్యండి

*గోవిందరావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త :*



యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని గోవిందరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి అన్నారు. ఆదివారం గోవిందరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాక మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులుగా ఇస్సర్ ఖాన్, నియోజకవర్గ అధ్యక్షుడిగా మారం సుమన్‌రెడ్డిని, జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ లాల్‌ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా అశ్విన్ రాథోడ్‌లను మండల కేంద్ర యువతి, యువకులు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే సభ్యత్వం మరియు ఎన్నికల విధానాన్ని వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువజన నాయకులకు మెంబర్షిప్ మరియు ఓటింగ్ వేసే విధానం గురించి తెలియజేసి అత్యధిక మెజార్జి చూపించే విధంగా మండలంగా ఉండాలని కోరారు. ఈసమావేశానికి యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రేవంత్ యాదవ్, నియోజకవర్గ కార్యదర్శి గోంది కిరణ్, మండల ఉపాధ్యక్షులు కొరం రామ్మోహన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్ మరియు గ్రామాల యూత్ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**అనారోగ్యంతో ఉన్న వారిని పరామర్శించిన భూక్య జంపన్న**

**మంగపేట ఆగస్టు25, ప్రభాతవార్త** మంగపేట మండలంలో అనారోగ్యంతో బాదపడుతున్న బాదితులను ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులు భూక్య జంపన్న ఆదివారం పరా మర్శించారు. వారికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన బోడ ప్రవీణ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాదపడుతున్న విషయాన్ని తన కార్యకర్తలతో తెలుసుకున్న బీఆర్ ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ప్రవీణ్‌కు ఆర్థిక సహాయం అందించారు.ప్రజలకు కష్టాల్లో తోడుంటామని సమాజం కోసం వారి కష్టాల్లో తోడుండే విలేకరులను అన్ని విధాలుగా కాపాడు కుంటామని జంపన్న అన్నారు. అందులో బాగంగానే ప్రవీణ్‌ను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని చుట్టు ప్రక్కల గ్రామాలు తిమ్మంపేట, కొత్త మల్లూరు,



రాజుపేటలో పర్యటించి ప్రజల యొక్క మోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యానికి గురైన ప్రజలను కలిసి పరామర్శించారు. ప్రజలకు ఎల్లప్పుడూ తోడుండే వారి కష్టాల్లో భరోసాగా నిలబతామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎంపెల్లి రాజు, మహ్మద్‌పాషా, విక్రమ్ యాదవ్, పూరి, స్వరూప, జైభీం రామ్మోహన్, తులసి రాకేష్, తిమ్మంపేట సోషల్ మీడియా ఇంచార్జి సతీష్ తదితరులు పాల్గోన్నారు,

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*చిట్యాల రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను తన స్వగ్రామమైన చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు గౌడ్



ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలను భూపాల్‌రెడ్డి హాజరై ముందుగా స్థానిక శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి స్వామివారి వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్‌చేసి పంచిపెట్టారు. పలువురు ఆయనకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సుంకరి ధనమ్మ యాదగిరి గౌడ్, మాజీ సర్పంచి కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి దోటి భిక్షం, నాయకులు సాగర్ల వెంకన్న, హరిప్రసాద్, ఆడెపు బిక్షం, సాగర్ల బిక్షం, సుంకరబోయిన నర్సింహ, సాగర్ల గంగరాజు, వేముల బిక్షం, ఏనాల పురుషోత్తంరెడ్డి, కుంభం నరసింహ, రూపని నరసింహ, ఉయ్యాల లింగస్వామి, జనపాల కృష్ణయ్య, చిన్నపాలెం స్వామి, చింతల రాజు, సాగర్ల శ్రీను, దండంపల్లి భరత్, రొయ్య అంజయ్య, జన్నపాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఊరట్టం కాజ్‌వేతో బయట పడిన బాగోతం ....!

**లక్షలతో నిర్మించి లక్షలతో వదలేసెను**

**పనుల్లో నాణ్యత లేకనే కూలిపోయిందని ఆరోపణలు**

**పనులను పట్టించుకోని ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులు**

**పనుల్లో కాంట్రాక్టర్‌తో కుమ్మక్కైన అధికారులు**



**మేడారం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** అడవి గ్రామాల నుండి వచ్చే భక్తుల రవాణా కోసం జంపన్నవాగుపై ఊరట్టం వద్ద నిర్మించిన కాజ్‌వే కూలిపోయింది. నిర్మాణ పనులు కూలిపోవడం అభివృద్ధి బాగోతం బయట పడిందని ఆరోపణలు వస్తున్నాయి. జాతర సమయంలో పొరుగురాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు అడవి గ్రామాల నుండి ఊరట్ట చేరుకుంటారు. గద్దెలకు వచ్చేందుకు జంపన్నవాగుపై కాజ్‌వే నిర్మించారు. ఐటిడిఏ ద్వారా లక్షలరూపాయలను వెచ్చించి కాజ్‌వే నిర్మించారు. కాజ్‌వే నిర్మాణ పనుల్లో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శలు వస్తున్నాయి. పనుల్లో నాణ్యత లేకనే కూలిపోయిందని అంటున్నారు. పనుల సమయంలో ఏ రోజు కూడా ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులు పనుల వద్దకు వచ్చి పరిశీలించిన దాఖలాల్లేవు. జాతర సమీక్షలో ఊరట్టం కాజ్‌వే పనులు ఏ మేరకు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ పిఎస్ సుధాకర్, మంత్రి సీతక్క అధికారులను ( పశ్నించారు. ఏమీ చెప్పకపోగా నీళ్లు నమిలారు. అధికారులు అసలు పనులవైపు వెళితే కదా అని మండి పడ్డారు. ఏది ఏమైనప్పటికీ ఇంజనీరింగ్ అధికారులు జిల్లో కలెక్టర్, మంత్రి సీతక్కతో చివాట్లు తిన్నప్పటికీ పనుల వైపు చూడలేదు. ఇదే అదునుగా నాణ్యత లేని పనులు చేసి చేతులు దులుపుకున్నారు. అధికారులు కాంట్రాక్టర్‌తో కుమ్మక్కైనట్లు విమర్శలు వస్తున్నాయి. రెండు రోజుల ఊరట్టం కాజ్‌వే నిర్మాణం కప్పకూలిపోయింది. కాంట్రాక్టర్ చూపించిన చేతి వాటం, అధికారుల అవినీతి బాగోతం బయట పడింది.

## జాతీయ స్థాయి అర్చక సమ్రాట్ అవార్డు

*నార్కట్‌పల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త*

మండలంలోని మాంద్ర గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు డా॥ఉత్తరపల్లి నరసింహాచార్యులుకు జాతీయ స్థాయి అర్చక సమ్రాట్ బిరుదు మరియు అర్చకత్వంలో లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డులు దక్కినవి.ఆదివారం హైద్రాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ మరియు తెలంగాణ సంస్కృతి సాహితి బుక్ ఆఫ్ రాకిర్డు వారు సంయుక్తంగా నిర్వహించిన తెలుగు సంస్కృతి జాతీయ పురస్కారం ప్రధానోత్సవంలో భాగంగా తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాలలోని కళాకారులు, కవులు, రచయితలు, అర్చకులు, పురోహితులు, జ్యోతిష్య నిపుణులకు జాతీయ పురస్కారాలను అందజేశారు. నరసింహాచార్యులు అర్చక వృత్తిలో ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు ఆయనకు అందజేశారు.కార్యక్రమానికి దేవాదాయ శాఖ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర టెలిఫోన్ శాఖ మంత్రి రవీందర్ రావు, ఆధ్యాత్మిక గురువు దవజ్ఞ శర్మ, నవలా రచయిత సూరేపల్లి విజయ, మారేపల్లి నర్సింహాయార్యులు, రాజోలి పురింధర్, జోగులాంబ దేవాలయ కార్యదర్శి వ్యవస్థాక అధ్యక్షుడు గౌరి శంకర్, దత్తాత్రేయ చారి, కవులు, రచయితలు, కళాకారులు, అర్చకులు, పౌరోహితులు తదితరులు పాల్గొన్నారు.

# పంచరాయి భూములను పేదలకు పంపిణీ చేయాలి

*జనగామ టౌన్, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :* జిల్లాలో ఉన్న ప్రభుత్వ పంచరాయి భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని బీకెఎంయు వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్ డిమాండ్‌చేశారు. వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యవర్గ సమావేశం కామ్రేడ్ జిల్లా అధ్యక్షులు మండల గట్టుమల్లు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా బీకెఎంయు వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్ హాజరయ్యారు. ఈసందర్భంగా గత సమావేశం నుంచి ఈ సమావేశం వరకు మరణించిన కార్మికులకు నాయకులకు కేరళలో మంచుకొడలు విరిగి వందలాది కుటుంబాలు, కార్మికులు చనిపోయిన వారికి రెండునిముషాలు మౌనం పాటించి




శ్రద్దాంజలి ఘటించి సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 3,4తేదీలలో వేములవాడలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల నిర్ణయాలను వివరిస్తూ సెప్టెంబరు 5న కలెక్టరేట్ల ముందు జరిగే ధర్నాలను అధికసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. అక్టోబర్‌లో సభ్యత్వం పూర్తిచేయాలని, నవంబర్‌లో జిల్లా మహాసభలకు సన్నద్ధం కావాలని నిధి సమకూర్చుకొని సంఘం బలోపేతం చేయాలని, జనవరిలో రాష్ట్ర మహాసభల జయప్రదం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, జిల్లాలోని ప్రభుత్వ పంచరాయి భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకులు పిట్టల కుమారస్వామి, నకీర్త రాములు, బంటు పాండు, దండుగుల ఐలయ్య, బోళ్ల యాదగిరి, సీతారాంనాయక్, వెంకట్‌రెడ్డి, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం



## చండిక అమ్మవారికి మహిళల ప్రత్యేకపూజలు

*పాలకుర్తి, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :*



మండలకేంద్రంలో స్వయంబు శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా పాలకుర్తి ధర్మరక్షణ సమితి మహిళలు అమ్మవారికి కుంకుమార్చన, ఒడిబియ్యం పోయడం కార్యక్రమం, మహిళలు మంగళహారతులతో నీరాజనములు సమర్పించారు. అనంతరం ఒకరినొకరు పసుపుబొట్టు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఈసందర్భంగా మహిళలు లలితాసహస్రనామ పారాయణం నిర్వహించారు. ఆలయ సూపరింటెండెంట్ కొంతపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి అనిల్, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల మహోత్సవం

*బచ్చన్నపేట, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :*



పవిత్ర శ్రావణ మాస బోనాల సందర్భంగా ఆదివారం బచ్చన్నపేట మండలకేంద్రంలో, బచ్చన్నపేటలో మండలంలోని పలుకులసంఘాల ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా శివసత్తుల పూనకాలు, విన్యాసాలతో, డప్పుచప్పుళ్ల మధ్య అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు. అమ్మవారికి తమతమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బొమ్మెన రాజయ్యగౌడ్, నల్లగోని బాలకిషన్‌గౌడ్, బొమ్మెన అంజనేయులు, అందె శ్రీనివాస్, వనమైన వెంకటేష్, కక్కెర్ల రాజు, బొమ్మెన భిక్షపతి, బొమ్మెన సందీప్, కక్కెర్ల విజయ్, బూరుగు చంద్రం, కక్కెర్ల ప్రభాకర్, మార్క సత్తయ్య, బండ భాస్కర్, బండ నరేష్, అందె పరుశరాములు, మల్లం కేశవులు, మల్లం బాలు, సంజీవ్, మనీచందర్, గణేష్, అంజి, సతీష్, బాలరాజు, శ్రీను, దివాకర్ భక్తిశ్రద్దలతో గౌడసంఘం మహిళలు, బంధుమిత్రులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి ఘనస్వాగతం

*దేవరుప్పుల, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :*



నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి -రాజారామ్మోహన్‌రెడ్డి దంపతులు విదేశీ పర్యటన ముగించుకొని ఆదివారం స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందచేసి వారికి ఘనస్వాగతం తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, జిల్లా నాయకుడు తోటకూరి పాండు కృష్ణ, ఎస్సీసెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, మండల నాయకులు భాస్కర్, సంపత్, లోడంగి అశోక్, కొంగరి ఉమేష్, గనుపాక నాగరాజు, పులిగిల్ల అఖిల్ దేవ్, వినోద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్టీ కమిషన్ సభ్యులు

*పాలకుర్తి, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలంలోని విస్నూరు గ్రామంలో ఇటీవలే తక్కళ్లపల్లి సోమేశ్వర్‌రావు తల్లి సోమక్క మరణించడంతో బీజేపీ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్ సోమక్క దశదిన కర్మకు హాజరై నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కర్రా శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాసరావు, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు రామకోటి రాము, మండల మాజీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి నిరంజన్, మండల అధ్యక్షులు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి మారం రవికుమార్, దేవరాజు, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు మహేందర్, ఎస్టీ మోర్చ అధ్యక్షులు రవి, పట్టణ అధ్యక్షులు సంతోష్, నాయకులు రఘు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి యూత్ అధ్యక్షుడిగా నంగునూరి మహేష్

*పాలకుర్తి, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో శాంతినగర్ క్రాంతి యూత్ నూతన కార్యవర్గంను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నంగునూరి మహేష్, గౌరవ అధ్యక్షునిగా పెనుగొండ సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా బెల్లి దిలీప్, ఉపాధ్యక్షులుగా సలేంద్ర శంకర్, బొడ్డున సందీప్, కోశాధికారిగా కమ్మగాని, సుధాకర్, సహాయ కార్యదర్శిగా చిట్యాల సాయి, సలహా కమిటీ గజ్జెల్లి వెంకటేశ్వర్లు, బండి కిరణ్, ఎండి.తాయారు, బండి మధు, పెండ్లి శోభన్‌బాబు, చిట్యాల మధు, గజ్జి సంతోష్‌కుమార్, వంగ అశోక్, సింగ నాగరాజు, బంగ్లా యాకూబ్, జక్కు రాజు, వీరమనేని రాజు, సభ్యులుగా గుళ్ల రమేష్, చిలువేరు గజేందర్, కత్తుల ఆంజనేయులు, బండి హరీష్, కమ్మగాని శ్రావణ్‌కుమార్, పెనుగొండ వెంకటేశ్వర్లు, ముత్తోజు రాము, చిలకమారి శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## దేవరుప్పులలో ఘనంగా బోనాల పండుగ

*దేవరుప్పుల, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :*



దేవరుప్పుల మండలకేంద్రంలో బోనాల పండుగ వేడుకలను ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో యువత, మహిళలు గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరారు. మేళతాళాలు, డప్పునృత్యాలత మధ్య మహిళలు పెద్దఎత్తున బోనాలతో గ్రామంలో తిరిగి అమ్మవార్లకు పూజలు నిర్వహించి పిల్లాపాపలతో చల్లగా చూడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడనే ఉద్దేశంతోనే పల్లాపై అక్రమకేసులు

*బచ్చన్నపేట, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :*



బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై కేసు నమోదు చేయడాన్ని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి తప్పుబట్టారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే ఆయనపై కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్‌పార్టీ నాయకులు భయపడరన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై కేసునమోదు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను బెదిరించే ఉద్దేశంతోనే ఇలాంటి అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి విద్యాసంస్థల పట్ల ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. అనురాగ్ విద్యాసంస్థలు అన్ని అనుమతులతోనే నిర్మాణాలు జరిపామన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి విద్యాసంస్థలకు ఏఐసీటీఈ, జేఎన్‌టీయు అనుమతులు ఉన్నాయన్నారు. నాడుబీఆర్ఎస్ ప్రభుత్వంలోనైనా ఇప్పుడు ప్రతిపక్షంలోనైనా ప్రజల పక్షాన ఒక నిబద్ధత కలిగిన నిజాయితీ కలిగిన ప్రజా ప్రతినిధిగా ఒక ఉద్యమ నాయకుడిగా పనిచేసిన నాయకుడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజాక్షేత్రంలో ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడి సమస్యలను పరిష్కరించడానికి పోరాటం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో ప్రజలే బుద్ధిచెబుతారని అన్నారు.

## విద్యుత్ బల్బులు అందించిన కోడూరు శివకుమార్

*బచ్చన్నపేట, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :* మండలంలోని కొన్ని గ్రామ అభివృద్ధికోసం కొన్ని గ్రామపంచాయతీకి విద్యుత్ బల్బులను సామాజిక సేవ నాయకుడు కోడూరు శివకుమార్ అందచేశారు. శనివారం కొన్నె గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకుని గ్రామంలో విద్యుత్ బల్బులు లేక గాడాంధకారంలోని వెళ్లిందన్న విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ తన సొంత డబ్బులతో గ్రామపంచాయతీకి విద్యుత్ బల్బులను అందించారు. గ్రామంలో సిబ్బందితో విద్యుత్ బల్బులు వేయించి గ్రామానికి వెలుగులు నింపినందుకు గాను శివకుమార్‌గౌడ్‌ను గ్రామస్తులు అభినందించారు. ఎలికట్టె శ్రీనివాస్, కందుకూరి నవీన్‌గౌడ్, పిట్టల బాలరాజ్, సంతోష్‌రెడ్డి, చెవిటి రామయ్య, సిబ్బంది శ్రీనివాస్, సిద్దులు, దాసు పాల్గొన్నారు.



# నగరంలోని నిరాశ్రయులను పునరావాస కేంద్రాలకు తరలింపు

## బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**
హనుమకొండ, వరంగల్ నగరాల్లో నిరాశ్రయులను గుర్తించి వరంగల్ మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హనుమకొండ పలివేల్పుల, వరంగల్ క్రిష్టియన్ కాలనీలోని పట్టణ నిరాశ్రయులను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించినట్లు జిడబ్ల్యూఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే నేడొక ప్రకటనలో తెలిపారు. సిడిఎంఏ ఆదేశాల మేరకు జిడబ్ల్యూఎంసి మెప్మా అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో శనివారం రాత్రి తిరిగి వరంగల్ రైల్వే స్టేషన్, బస్టాండ్, పోస్టాఫీస్ తదితర ప్రాంతాల్లో 18 మంది నిరాశ్రయులను గుర్తించి క్రిష్టియన్ కాలనీలోనిపట్టణ నిరాశ్రయుల పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందన్నారు. అదేవిధంగా హనుమకొండ బస్టాండ్, చౌరస్తా తదితర ప్రాంతాల్లో 12 మంది నిరాశ్రయులను గుర్తించి పలివేల్పుల లోని పట్టణ నిరాశ్రయుల కేంద్రానికి తరలించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిపిఆర్ఓ రాజేష్, మెప్మా టీఎంసీ రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొని క్షేత్రస్థాయిలో నిరాశ్రయులను గుర్తించారు.



# వరంగల్ వార్త

# జిల్లావ్యాప్తంగా బోనాల మహోత్సవాలు

## అమ్మవార్లకు డప్పుచప్పుళ్ల మధ్య బోనాలసమర్పణ





**జనగామ టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త :**
జనగామ జిల్లా వ్యాప్తంగా బోనాల మహోత్సవాలు ఆదివారం సందడిగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లోని గ్రామదేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ, మహంకాళి అమ్మ, ఉప్పలమ్మలకు డప్పుచప్పుళ్ళతో మహిళలు బోనాలను అమ్మవార్లకు సమర్పించారు. బోనాల పండుగ సందర్భంగా ఆయా మండలకేంద్రాల్లోని పోచమ్మ దేవాలయాలతోపాటు పలు ఆలయాలను పూలతో అలంకరించారు. మహిళలు తెల్లవారుజామునే మేల్కొని ఇంటిలో బోనాలను బొట్టుతో సుందరంగా అలంకరించి పిల్లా పాపలతో కలిసి సందడిగా డప్పుచప్పుళ్ల మధ్య ఆలయాలకు చేరుకొని అమ్మవారికి బోనాలలో తయారుచేసిన నైవేద్యం సమర్పించి, కొత్తబట్టలు పెట్టి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా పిల్లా పాపలు చల్లంగా ఉండాలని, పాడిపంటలు బాగాపండాలని కోరుతూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు గాను మహిళలు పెద్దసంఖ్యలో హాజరు కావడంతో పోచమ్మ దేవాలయంతోపాటు తదితర దేవాలయాలు అన్నీకూడా మహిళాభక్తులతో కిక్కిరిసి పోయాయి. పోలీసులు ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును ఏర్పాటుచేశారు.

# గణేష్ ఉత్సవ మండపాలకు అనుమతులు తప్పనిసరి

## కమిటీల వారికి మట్టేవాడ పోలీసు వారి సూచనలు

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## వరంగల్ మట్టెవాడ ఇన్స్పెక్టర్ తుమ్మగోపి



**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్,ప్రభాతవార్త :**
వరంగల్ నగరంలోని గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీస్ స్టేషన్లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని రోడ్‌మీద లేదా ప్రజలు నడిచే దారిలో ఇరుకైన వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేయరాదని మండపం వద్ద కనీసం ముగ్గురు వాలంటీర్లు 24 గంటలు అందుబాటులో ఉంటూ గణేష్ మండపం వద్ద నిర్వహించే వాలంటీర్ల పేర్లను మండపం వద్ద ఒక పుస్తకంలో నమోదు చేయాలని మండపాలను గాలి, వానకు కూలిపోకుండా పకడ్బందీగా నిర్మించాలని మండలంలోని ఎలాంటి మండే పదార్థాలు టపాసులు ఉంచరాదు. మండపం పక్కన ఒక డ్రమ్ములో నీటిని అందుబాటులో ఉంచాలి. మండపం వద్ద కేవలం చిన్న పాటి ఒకటి లేదా రెండు బాక్సులను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. అంతేకాకుండా డీజేలకు అనుమతి లేదు. చిన్న బాక్సులు / మైకు కొరకు ఎసిపి కార్యాలయం నుండి అనుమతులు తప్పకుండా తీసుకోవాలని అలాగే మండపం ఏర్పాటు చేసిన స్థలం యొక్క యజమాని అనుమతి మరియు విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పకుండా తీసుకోవాలి. అధిక శబ్దం వచ్చేలా పాటలు అలాగే, భక్తి పాటలను మాత్రమే ప్లే చేయాలి. రాజకీయ ప్రసంగాలు / స్లోగన్స్ లేదా ఏ వ్యక్తిని / వ్యక్తుల సమూహాన్ని రెచ్చగొట్టేలా లౌడ్ స్పీకర్లను ఉపయోగించకూడదు. మండపం వద్ద మద్యపానీయాలు, జూదం లేదా ఏదైనా ఇతర చట్టవిరుద్ధమైన సంఘ వ్యతిరేక పనులకు అడ్డగా ఉపయోగించరాదని మండపం పై కప్పును టార్పాలిన్లతో కప్పాలి. జంతువులు మండపాలలోకి ప్రవేశించకుండా ఉండాలి. మండపాలు వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీటీవీలు అమర్చుకోవాలి. ఏదైనా అత్యవసరం నిమిత్తం డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలి. పై నిబంధనలు అతిక్రమించిన వారికి చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని మట్టేవాడ ఇన్స్పెక్టర్ తుమ్మగోపి ఓ ప్రకటనలో తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుదాం

## మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

**గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త**
పార్టీ శ్రేణులందరూ కలిసికట్టుగా పని చేసి స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుదామని మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. గూడూరులోని ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. మాయమాటలు, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు న్యాయం చేయని పరిస్థితిలో గల్లీ నుండి ఢిల్లీదాకా ఇప్పుడు ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, తెలంగాణాలో పదేళ్ల పాటు అభివృద్ధి ఫలాలను అందించిన బిఆర్ఎస్ పార్టీని ఎందుకు పోగొట్టుకున్నామా అని ఇప్పుడు ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. ఆరు గ్యారంటీలకు సంబంధించి ఇంకా అమలు కాని వాటి కోసం ఆయా వర్గాలు ఎదురు చూస్తున్నాయన్నారు. పంట రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. అధికారంలో లేమని పార్టీ శ్రేణులు ఏమాత్రం అధైర్య పడవద్దని, గ్రూపులను ప్రోత్సహించకుండా పార్టీ శ్రేణులందరూ కలిసి కట్టుగా పార్టీకోసం పని చేస్తూ త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా ఏమిటో చూపిద్దామని అన్నారు. మహబూబాబాద్‌కు చెందిన పార్టీ ఎమ్మెల్సీ గ్రూపులను ప్రోత్సహించడం మానుకోవాలన్నారు. జిల్లాలో పార్టీ శ్రేణులకు తాను అండగా ఉంటానని, ఎవరికి ఏ కష్టం వచ్చిన ఆదుకుంటానని శంకర్‌నాయక్ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావులతో పాటు పలువురు ఆ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా శ్రీనివాసరావు, బాలమల్లేష్





## రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో ఎన్నిక

**హన్మకొండజిల్లాబ్యూరో- (ప్రభాతవార్త):**
భారత కమ్యూనిస్టుపార్టీ(సిపిఐ) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు ఎన్.బాల బల్లేష్ ఎన్నికయ్యారు. మూడు రోజుల పాటు హనుమకొండ జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో వీరిని ఎన్నుకున్నారు. అలాగే నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో వీరిని ఎన్నుకున్నారు. అలాగే రాష్ట్ర కార్య వర్గానికి అహ్వా నితులుగా హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతిని ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హనుమకొండలో నిర్మాణ కౌన్సిల్ సమావేశ నిర్ణయాలను, మీడియాకు విడుదల చేశారు. రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఎన్నికైనా వరంగల్‌కు చెందిన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, మేడ్చల్ జిల్లాకు చెందిన బాలమల్లేష్ విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్‌లో ఏరి పలు బాధ్యతలు నిర్వహించి అంచెలంచెలుగా ఎదిగారు. విద్యార్థి నాయకులుగా పనిచేసిన అనంతరం సిపిఐలో నాటి ఉమ్మడి జిల్లాలకు కార్యదర్శులుగా పనిచేసి కార్యదర్శులుగా ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కొనసాగుతున్న వీరిని సహాయకార్యదర్శులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశాలలో సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కే.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, పశ్య పద్మ, బాగం హేమంతరావు, కలవేణ శంకర్, బాలనర్సింహ, ఈటి నర్సింహ, వీఎస్ బోస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ న్యాయవాదుల సదస్సుకు తరలిన వరంగల్ న్యాయవాదులు

**హన్మకొండజిల్లా బ్యూరో-(ప్రభాతవార్త):**




ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన బీసీ న్యాయవాదుల రాష్ట్ర సదస్సుకు వరంగల్, హన్మకొండ న్యాయవాదులు తరలిరావాలని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, బార్ అసోసియేషన్ల ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల జీవన్‌గౌడ్, హన్మకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లడే రమేష్, ఐఎల్‌పిఎ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ ఆధ్వర్యంలో న్యాయవాదులు దయాల సుధాకర్, విజేందర్, శ్యామ్, విక్రమ్, కూనూరు రంజిత్‌గౌడ్, సుందర్‌రామ్, సత్యనారాయణరెడ్డి, సురేందర్, గట్టు రవి, సాజిత్, ముకుందరావు, రాజ్‌కుమార్, పిల్లి కార్తిక్, అనిల్, పందుగ శ్రీనివాస్, రామనాథం తదితరులు తరలివెళ్లారు. బీసీల కున్న ప్రధాన సమస్యలైన బీసీ కులగణన, న్యాయ వ్యవస్థలో జనాభా దామాషా ప్రకారం వాటా, మహిళా బిల్లులో బీసీ కోటా, చట్ట సభల్లో వాటా లాంటి ముఖ్యమైన అంశాలపై జరుగు సదస్సుకు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు బీసీ కమీషన్ ఛైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, ప్రొఫేసర్ సింహాద్రి, ఇతర రాష్ట్రాలకు చెందిన సీనియర్ న్యాయవాదులు, ఎన్ బాలన్, వాసంతి, నల్వాడే, వినయక్, ప్రసాద్‌షా లాంటి ప్రముఖులు ప్రసంగిస్తారని వారు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వేధిస్తున్న మందుల కొరత








**-ఫీల్డ్ సిబ్బంది వద్ద మందులు లేకపోవడంతో ఆసుపత్రులకు క్యూకడుతున్న రోగులు**

**-ఇదే అదునుగా ప్రజల సొమ్ము దోచుకుంటున్న మందుల షాపు యజమానులు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

పేదవాళ్ళు రోగాల భారిన పడితే పెద్దదిక్కుగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో తీవ్ర మందుల కొరత అటు రోగులను, ఇటు సిబ్బందిని వేధిస్తున్నాయి. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల, దుమ్ముగూడెం, నర్సాపురం మూడు పీహెచ్‌సీలు ఉండగా సుమారు 100 గ్రామాల పేద ప్రజలు అనారోగ్య సమస్యలు తలెత్తితే ఆ మూడు పీహెచ్‌సీల వద్దకు వెళ్ళి చికిత్స పొందుతారు. ఇందులో 24 గంటల ఆసుపత్రి అయిన దుమ్ముగూడెం పీహెచ్‌సీలో మందుల కొరత సిబ్బందిని, రోగులను తీవ్రంగా వేధిస్తోంది. పీహెచ్‌సీలలో ఫీల్డ్‌లో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు గాని, ఆశావర్కర్లకు గాని, మందులు సరఫరా చేయకపోవడంతో ఫీవర్ సర్వేలలో గ్రామాలలో తిరిగినప్పుడు మందుల కొరత సిబ్బందిని వేధిస్తోంది. చేసేదేమీ లేక రోగులను పీహెచ్‌సీల వద్దకు వెళ్ళి పరీక్షలు చేయించుకుని మందులు తీసుకోవాలని రోగులకు తెలపడంతో పీహెచ్‌సీలకు రోగులు క్యూ కడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో మందులు సరఫరా లేక అరకొర మందులతో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది నెట్టుకొస్తున్నారు. ఇదే అదునుగా భావించి కొన్ని ప్రైవేటు మెడికల్ షాపులు ప్రజల అవసరాలను దృష్టిలో పట్టుకుని దోపిడి చేస్తున్న పలువురు ఆర్ఎంపీ వైద్యులు ఇదే అదునుగా అవసరం ఉన్నా, లేకపోయినా ఎక్కువ మందులు రాసి ఇటు మెడికల్ షాపులు, ఒకపక్క ఆర్ఎంపీ వైద్యులు సొమ్ములు చేసుకుంటున్నారు.

**-సిబ్బంది లేక ఇబ్బంది**

దుమ్ముగూడెం పీహెచ్‌సీలో సిబ్బంది లేక ఆసుపత్రి నిర్వహణ ఇబ్బందిగా మారింది. గత నెల రోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన వైద్యఆరోగ్య సిబ్బంది బదిలీలల భాగంగా దుమ్ముగూడెం పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఫార్మాసిస్టు ల్యాబ్ టెక్నిషియన్, ముగ్గురు స్టాఫ్ నర్సులు బదిలీ కాగా .. ఆ పోస్టులు ఎవరితో భర్తీ కాక ఖాళీగానే ఉండడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న సిబ్బందితోనే సర్దుబాటు చేసి ఆసుపత్రిని నెట్టుకురావడం ఆసుపత్రిలో ఉన్న సిబ్బందికి భారంగా మారింది. ఏజెన్సీ ప్రాంతమైన దుమ్ముగూడెం మండలంలో నుంచి బదిలీపై వెళ్ళిన సిబ్బంది స్థానంలో ఏజెన్సీలోకి ఇతర ప్రాంతాల నుంచి సిబ్బందికి ఇక్కడికి రావడానికి మక్కువ చూపకపోవడంతో ఆ పోస్టులు ఖాళీగానే మిగిలిపోయాయి. ముఖ్యంగా దుమ్ముగూడెం పీహెచ్‌సీలో రక్తపరీక్షలు నిర్వహించే ల్యాబ్ టెక్నిషియన్ లేకపోవడంతో రోగులకు పూర్తి స్థాయిలో వైద్యం అందించలేకపోతున్నారు. కేవలం ప్రభుత్వ ఆసుపత్రులే ఆధారంగా వస్తున్న పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది. అందుకు అనుగుణంగా ఆసుపత్రిలోని పూర్తి స్థాయి మందుల నిల్వలు, ఫీల్డ్ స్టాఫ్ వద్ద సరిపడా మందులు, పీహెచ్‌సీలలోని ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను భర్తీ చేసి పేద ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడాలని ఈ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు.

# పేద ప్రజలకు ఎర్రజెండానే భరోసా





**- కొత్తగూడెం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకుందాం**

**- నియోజకవర్గ రైతుల సాగునీటి కష్టాలు తీర్చేందుకు సీతారామా నీళ్లను మళ్లించేందుకు కృషి**

**- పెనగడప పంచాయతీ నుంచి 120 కుటుంబాలు సీపీలో చేరిక**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**

కార్మికులకు, కర్షకులకు, పేద వర్గాల ఎర్రజెండానే భరోసాగా నిలుస్తోందని, వందేళ్లుగా ప్రజల పక్షం వహిస్తూ బలమైన రాజకీయ శక్తిగా సీపీఐ నిలబడిందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. చుంచుపల్లి మండలం పెనగడప పంచాయతీలో ఆదివారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశం సందర్భంగా మన్నెం వెంకన్న, పఠాన్ ఖాసీం ఖాన్, ఆలీం, తాజుద్దీన్, రహీంజానీ, కుంచం శ్రీనివాస్, ఆదిమూలం శ్రీను, కుంచం మల్లయ్య, గోపాల్, బరగడి నాగరాజు, బరగడి సాగర్, ఓడపల్లి ధర్మయ్య, కృష్ణవేణి, గొగ్గెల వీరభద్రం, పూనెం నాగరాజు, తగరపు రవి, బి.రవి, నవీన్, శ్రీనివాస్, మన్నెం భాస్కర్, రఘుల నేతృత్వంలో వివిధ గ్రామాల నుంచి 120 కుటుంబాలు కూనంనేని, సాబీర్‌పాషాల సమక్షంలో సీపీఐలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ... గడిచిన ఎనిమిది నెలల కాలంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంతో అహర్నిశలు శ్రమిస్తున్నామని, ప్రజలు సుధీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ కారర్యక్రమంలో సాబీర్‌పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వీరస్వామి, బొర్ర కేశవరావు, తోట రాజు, నీడాల సుధాకర్, మన్నె భద్రరావు, కట్టా పుల్లయ్య, కట్టా ఉదయ్, రామకృష్ణ, రాజు, సాయి, నవీన్‌లు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు25 – ప్రభాతవార్త:**

శ్రీకృష్ణాష్టమీని పర్వదినం సెలవురోజు కావడంతో నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. సెలవురోజు కావడంతో అధికారులు అందుబాటులో ఉండరని ప్రజలు విషయాన్ని గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని తెలిపారు.

## కామేపల్లిలో సాంప్రదాయ బద్ధంగా బోనాల పండుగ

**గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు**

**ముత్యాలమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్న మహిళలు**

**ఆకట్టుకున్న నృత్యాలు**

**కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:**



కామేపల్లిలో శ్రావణ మాసంలో 3వ,ఆదివారం సందర్భంగా బోనాల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.గ్రామంలో వివిధ వీధుల నుండి మహిళలు బోనాలతో గ్రామ కూడలి వద్దకు చేరుకున్నారు.సామూహికంగా సాంప్రదాయ నృత్యాలతో బొడ్రాయి వద్దకు చేరుకొని అక్కడ తొలుత పూజలు చేసి అనంతరం ఊరేగింపుగా గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ దేవత వద్దకు చేరుకొని తమ మొక్కులు చెల్లించారు.గ్రామమంతా సుభిక్షంగా ఉండాలని,సకాలంలో వర్షాలు కురవాలని,పాడి పంటలు మెండుగా ఉండాలని,సస్యశ్యామలంగా గ్రామం వర్ధిల్లాలని కోరుతూ రైతులు, రైతు కూలీలు అన్ని వర్గాల ప్రజలు తమ మొక్కులు చెల్లించి బోనాలు సమర్పించారు.గ్రామ వాసులంతా జరుపుకునే పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి బంధువులు, మిత్రులు, కుటుంబ సభ్యులంతా చేరుకోవటంతో గ్రామమంతా పండుగ వాతావరణం తోపాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. మహిళలు, గ్రామపెద్దలు, యువజనులు, రైతులు,రైతు కూలీలు భారీగా పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది.అదే విధంగా జాస్తిపల్లి గ్రామంలో కూడా ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**





మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచే కాక జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర జిల్లాల నుంచి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాసనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి

## -కులగణన చేస్తేనే

## బహుజనులకు ప్రయోజనం

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త

జనాభా ప్రాతిపాదికన అధిక శాతం ఉన్న బహుజనులు రాజ్యాధికారం కోసం పోరాడాలని తెలంగాణ ఉద్యమకారుడు, ఆల్‌ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ చైర్మన్ ప్రొ.డా.కత్తి వెంకటస్వామిగౌడ్ పిలుపునిచ్చారు. తొలి బహుజన యోదుడు శ్రీసర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతిని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని పాకాల సెంటర్‌లో ఆయన విగ్రహం వద్ద జయంతి వేడుకలను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నర్సంపేట పట్టణ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీ పరిధి సర్వాపురంలోని రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్, ఆర్డీవో కార్యాలయం, ఎమ్మెల్యే కార్యాలయం మీదుగా బస్టాండ్, అంగడి సెంటర్, అంబేద్కర్ సెంటర్ నుండి పాకాల సెంటర్ వరకు గౌడ కులస్తులు సుమారు 500 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ అధ్యక్షుడు సోల్తి సారయ్యగౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్‌ల



అద్యక్షతన వేడుకలు జరుగగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న కత్తి వెంకటస్వామి, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సయ్యగౌడ్‌లు మాట్లాడుతూ జనాభాలో తక్కువ శాతం ఉన్న ఆదిపత్యవర్ణాలు రాజ్యాధికారం ఏలుతున్నారని అన్నారు. కులగణణ జరగకుండా కొన్ని శక్తులు అడ్డుకుంటున్నాయని దీంతో రాజ్యాధికారంలో బహుజనులు అధికారం కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేస్తున్నదని, గౌడ కులస్తులకు ఎన్నికల మేనిఫేస్టోలో ప్రకటించిన విధంగా నేడు దశలవారిగా నెరవేరుస్తున్నారని అందుకు ఉదాహరణ తర్వలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి చీఫ్ పదవి గౌడ బిడ్డకు కేటాయిస్తున్నట్లు ప్రకటనలు రావడం నిదర్శనమన్నారు. బీసీలు ఏకమై రాజ్యాధికారాన్ని కైవసం చేసుకునే దిశగా ఎదగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గౌడ కులస్తుల ఐక్యతతోనే అన్ని హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు. సర్దార్ సర్వాయిపాపన్న స్పూర్తితో బహుజనులు ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం మోకుదెబ్బ గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ సెక్రటరి జనరల్ రాగుల సిద్దరాములుగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్‌రావు, మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజుగౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాగుల కిరణ్‌కుమార్‌గౌడ్, వరంగల్ కామారెడ్డి జిల్లాల అధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, కొండగోని రవిగౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొడిశాల సదానందంగౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్యగౌడ్, నాయకులు శీలం వీరన్నగౌడ్, మచ్చిక రాజుగౌడ్, బోడిగె మల్లేషంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్‌గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, జిల్లా కోశాధికారి మర్ద గణేష్‌గౌడ్, జిల్లా సలహాదారుడు రామగోని సుధాకర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్‌గౌడ్, గుర్రం ప్రభాకర్‌గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపెల్లి వెంకట్‌గౌడ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు గొడిశాల మల్లయ్యగౌడ్, నల్లబెల్లి మండల అధ్యక్షులు పెరుమాండ్ల రాజ్‌కుమార్‌గౌడ్, గండి లింగయ్యగౌడ్, వల్లాల శ్రీహరిగౌడ్, మాదాటి శ్రీనివాస్‌గౌడ్, దొమ్మటి పురుషోత్తంగౌడ్, గంధసిరి సాంబరాజుగౌడ్, తిప్పని రవీందర్‌గౌడ్, బీసీ ప్రజా సంఘాల నాకులు డ్యాగల శ్రీనివాస్, ఆబోతు రాజుయాదవ్ వివిధ మండలాకు చెందిన గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# యూఎస్ఎఫ్ సమావేశాలను విజయవంతం చేయాలి

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త




ఈ నెల 27, 28వ తేదిల్లో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని యూఎస్ఎఫ్ వరంల్ జిల్లా కన్వీనర్ సమ్మెట వర్షన్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల వార్డెన్‌లపై గురుకుల ప్రిన్సిపాల్లు కొంత మంది ఉన్నతాధికారులు కుమ్మక్కయి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా అవినీతికి పాల్పడుతున్న విద్యార్థులకు సరైన వసతులు కల్పించకుండా అలాగే విద్యార్థులకు ఇవ్వాల్సిన కాస్మోటిక్ ఛార్జీలు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు, రాజేష్, శివమణి, వీరేందర్, బాలకృష్ణ, మహేష్, రమణ, రవి, శోభన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో ప్రవేశానికి స్పాట్ అడ్మీషన్

చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలో ఉన్నటువంటి దుగ్గొండి సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో 2024-2025 విద్యాసంవత్సరంకు గాను స్పాట్ అడ్మీషన్లు తీసుకుంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జయలక్ష్మి తెలిపారు. బీపీసీ ప్రథమ సంవత్సరంలో మిగిలిపోయిన సీట్లకు స్పాట్ అడ్మీషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 27న దుగ్గొండి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల చెన్నారావుపేట నందు వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. బిపిసిలో పదవ సీట్లు ఉన్నాయని తెలిపారు. అడ్మీషన్లు కావలసిన వారు తమ తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

# దశదిన కర్మకు హాజరైన పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి

నెక్కొండ, ఆగస్టు 25, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని డిస్ ఇడ్ల రవి తల్లి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన ఆమె చిత్రపటానికి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయం గుడి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, చల్ల శ్రీపాల్‌రెడ్డి, ఇదునూరి సాయికృష్ణ, మేరుగు విజయ్, వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ(డబ్ల్యూ) ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ముదిరాజ్‌ల ప్రార్థీవ దేహానికి నివాళ్లర్పించన నాయకులు

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త



మండలంలోని కమ్మపల్లి గ్రామానికి చెందిన మౌటం సరోజన ముదిరాజ్ అనారోగ్య రిత్యా మృతిచెందారు. ఆమెకు ఇల్లు లేని పరిస్థితి ఉందని కనీసం దాన సంస్కారాలు కూడా చేయలేని స్థితిలో వారి కుటుంబ సభ్యులు ఉన్నారని వారి పరిస్థితి కడు దయనీయంగా ఉందని మృతదేహాన్ని చూసి చలించిన కమ్మపల్లి గ్రామ ముదిరాజ్ కుల బంధువులు అందరు కలిసి రూ.20300 వేల మూడు వందల రూపాయలు అందించారని ఈ విషయం తెలుసుకున్న అసోసియేషన్ తెలంగాణ మౌటం సరోజన కూతురుకి 3000 రూపాయలను దహన సంస్కారాలు నిమిత్తం అందజేశారు. మేపా వ్యవస్థాపక రాష్ట్ర అద్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు గ్రామ కుల పెద్దలు తెలిపారు.అదేవిధంగా దాసరపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల సారయ్య ముదిరాజ్ మృతిచెందగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కడు దయనీంగా ఉన్న ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి చేయాలని, వారిని ఆర్థికంగా ఆదుకోవాలని, ఇల్లు నిర్మాంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కమిటీ సభ్యులు దండు చిరంజీవి, నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, నర్సంపేట డివిజన్ గౌరవ అధ్యక్షులు పిట్టల కుమార్, ఎల్లబోయిన రాజు, కమ్మపల్లి కుల పెద్దమనిషి పెండ్యాల బిక్షపతి, సొసైటి అధ్యక్షులు అల్లె రాజు, కార్యదర్శి పెండ్యాల రవి, పెండ్యాల మధు, పెండ్యాల మల్లేషం, మునీందర్, అల్లె పైడి, అల్లె కొమురయ్య, చంద్రయ్య, రవికుమార్, గడ్డం సారంగం, అల్లాడి ఐలయ్య, పప్పు రవి, మోటం రమేష్, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 25, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ ఏఇ రామ్మూర్తి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గృహజ్యోతి పథకం 200 యూనిట్లు వర్తించని వారు ప్రజాపాలన దరఖాస్తు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, చరవాణితో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. మీటర్ లేని వారు మీ సేవాలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో హరీష్‌ను గెలిపించాలి

చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త



రాభోయే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో చెన్నారావుపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్ష బరిలో ఉన్న బండి హరీష్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాక్ అన్నారు. యూత్ ఎలక్షన్స్‌లో భాగంగా ఆదివారం మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో యూత్ సభ్యులందరికి ఐవైసీ యాప్ మెంబర్ షిప్ గురించి వివరించి ప్రచారం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపాల్‌నాయక్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బలపరిచిన అభ్యర్థి బండి హరీష్‌ని 35 ఏళ్లలోపు ఉన్న యువకులు, ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఇందుకోసం ఆన్లైన్ విధానంలో నెంబర్ 4 మీద ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మండల యూత్ అధ్యక్షుడిగా తనకు మరోసారి అవకాశం కల్పించాలని అభ్యర్థి బండి హరీష్ విన్నవించుకున్నారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ సిద్దెన రమేష్, మాజీ జడ్పిటిసి బాలజోజి, గ్రామ పార్టీ అధ్యక్షులు జయరాజ్, మాజీ ఉపసర్పంచ్ అర్లయ్య, యూత్ నాయకులు మంద నరేష్, మహమ్మద్ రషీద్‌పాషా, అజారు నరేష్, రాజు, సతీష్, అనిల్ పాల్గొన్నారు.

# ముకుందా... ముకుందా..

## నేడు శ్రీకృష్ణజన్మాష్టమి

పరకాల- ప్రభాతవార్త

హిందు ఇతిహాసాలలో శ్రీ మహావిష్ణువు ఎనిమిదో అవతారం శ్రీకృష్ణుడి జన్మదినం. కృష్ణ జన్మాష్టమిని కృష్ణాష్టమి, గోకులాష్టమి, అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారు. శ్రీకృష్ణుడు దేవకీ వసుదేవులకు శ్రావణ మాసం కృష్ణపక్షం, అష్టమి తిధిన చెరసాలలో జన్మించాడు. చాంద్రమాసం ప్రకారం శ్రావణ బహుళ అష్టమి తిధి.. ఇదే రోజు రోహిణి నక్షత్రం కొద్ది సేపు చంద్రాయుక్తమై ఉంటుంది. ఈఏడాది సోమవారం శ్రీకృష్ణాష్టమిని పరకాల డివిజన్‌లో ఘనంగా జరుపుకునేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. పాఠశాలల్లో గోకులాష్టమి వేడుకలు ముందస్తుగా శనివారం నిర్వహించారు.

**పండుగ విధానం....**

శ్రీకృష్ణాష్టమి రోజున భక్తులు ఉపవాసం ఉండి శ్రీకృష్ణుడిని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పండ్లు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడను నైవేద్యంగా సమర్పిస్తారు.



ఉయల కట్టి అందులో శ్రీకృష్ణుని విగ్రహాన్ని పడుకోబెట్టి రకరకాల పాటలు, కీర్తనలు ఆలపిస్తారు. పురవీధుల్లో ఎత్తుగా ఉట్లు కొట్టి వాటిని కొట్టేందుకు పోటీపడుతారు. అందుకే ఈ పండుగను 'ఉట్ల పండుగ', ఉట్ల జాతర అని కూడా పిలుస్తారు. భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోధానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెబుతున్నది. దుష్ట శిక్షణ... శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో శ్రీకృష్ణుడు మానవాళికి దిశ నిర్దేశం చేశారు. మూర్తిగా నిలుస్తున్నాడు. అందుకే ఆయనను అందరు ఇష్ట దైవంగా కొలుస్తున్నారు.

**వైష్ణవ ఆలయాల్లో ఏర్పాట్లు....**

జగద్గురువైన శ్రీకృష్ణుడి జన్మదిన వేడుకలను సోమవారం డివిజన్ ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకునేందుకు సర్వం సిద్ధం చేశారు. వైష్ణవ ఆలయాలు, కృష్ణమందిరాలలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం మహావిష్ణువు తన 8వ అవతారంగా అవతరించిన రోజు శ్రీకృష్ణాష్టమి, ఈ రోజున గృహాల్లో భక్తులు ఉపవాసాలు, చేసాతరు. శ్రీకృష్ణుడికి ఇష్టమైన అన్ని పిండి వంటలు చేస్తారు. చిన్నారులకు శ్రీకృష్ణుడి వేశాలు వేసి, శ్రీకృష్ణ పాదాలుగా పిండిలో ముంచి అడుగులు వేయిస్తారు. కృష్ణాష్టమి సందర్భంగా విష్ణు సహస్ర నామపారాయణం, భగవద్గీత పారాయణం చేస్తారు. వైష్ణవ దేవాలయాల్లో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## మాదిగలపై భౌతిక దాడులు, కులం పేరుతో దూసిస్తున్నా వారిని అరెస్టు చేయాలి

**-మాదిగ కులాస్తులు డిమాండ్**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండలంలోని దామెర గ్రామంలో ఆదివారం వాట్సప్ గ్రూప్‌లో వచ్చిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన చల్ల ప్రవీణ్ అనే వ్యక్తి గ్రూపులో ఎస్సీలపై మనోభావాలు దెబ్బతినే విధంగా వక్రీకరిస్తూ చేసిన మెసేజ్‌లను దళిత వర్గాలు తీవ్రంగా ఖండించారు. ప్రవీణ్ చేసిన భాషను పదాలను వక్రీకరిస్తూ ఉన్నాయని తెలియజేస్తూ ఆయన చేసిన మెసేజ్‌లు ఎస్సీ కులాస్తులను(దళితులను) కించపరిచే విధంగా ఉన్నాయని, ఆ యొక్క పదజాలం ఎస్సీ కులస్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉండటం వలనల ఇలాంటి మాటలను మరెవరు కించపరిచే విధంగా ఉండకూడదని, అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ కులాస్తులు ఫిర్యాదు చేసినట్లు వారు మీడియాకు తెలిపారు. ఈ పిటిషన్ను స్థానిక ఎస్ఐ రాజ్‌కుమార్ స్పందిస్తూ వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకన్న, కదారి సుధాకర్, గొరై మహేందర్, గొరై దయాకర్, గొరై కరుణాకర్, సాతురి చంద్రమౌళి, కదారి సుమన్, సాతూరి ప్రభాకర్, కదారి బాలఎల్లయ్య, దాదాపు 40 మందితో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి దరఖాస్తు ఇచ్చినట్లు వారు తెలిపారు.

## రామయ్య సేవలో డా.గజపతిరావుభూపాల్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం డా.గజపతిరావుభూపాల్ ఐపీఎస్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## ఘనంగా గ్రామదేవత పూజలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామాలలో గ్రామదేవత అయిన ముత్యాలమ్మ తల్లికి శ్రావణమాసం సందర్భంగా ఆదివారం బోనాలు సమర్పించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. రెడ్డిపాలెం గ్రామ పెద్ద బూసిరెడ్డి శంకర్‌రెడ్డితో పాటు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్డాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి గ్రామస్తులందరూ మేళతాళాలతో బోనాలను, మొక్కలను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## కృష్ణాష్టమి సందర్భంగా గిరిజన దర్బార్ రద్దు

భద్రాచలం, ప్రభాతవార్త :

సోమవారం శ్రీకృష్ణాష్టమి (పండుగ) సందర్భగా భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో జరిగే గిరిజన దర్బార్ రద్దు చేసినట్లు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి (పండుగ) ఉన్నందున ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా గిరిజన దర్బార్ రద్దు చేయడం జరిగిందని, గిరిజనులు ఇట్టి విషయాన్ని గమనించి అర్జీలు సమిర్పించడానికి భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంకు రావద్దని ఆయన తెలిపారు.

## వయనాడ్ వరద బాధితుల కోసం సహాయ నిధి క్యాంపెన్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కేరళలో వయనాడ్ వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు దుమ్ముగూడెం సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం లక్ష్మీనగరం గ్రామంలో ఆ పార్టీ నేతలు సహాయ నిధి క్యాంపెన్ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనగరం గ్రామంలోని పలు దుకాణ సముదాయాల వద్ద వరద బాధితుల కోసం సహాయం చేయాల్సిందిగా అర్థించారు. సీపీయం మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ .. కేరళ రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలకు కొండలు విరిగి అనేకమంది పేద ప్రజలు మరణించారని, ఆ బాధితుల కుటుంబాల కోసం సహకరించాలని వారు వ్యాపార స్తులను, చిరువ్యాపార స్తులను అభ్యర్థించారు. లక్ష్మీనగరం గ్రామంలో తిరిగి సేకరించిన డబ్బులు వరద బాధిత ఆర్థిక సహాయం నిధికి పంపనున్నట్లు వారుతెలిపారు. బాధిత సహాయ నిధికి సేకరించిన వారందరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ, సరియం రాజమ్మ, యలమంచి శ్రీనుబాబు,మహ్మద్‌భేగ్, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, గుడ్ల తాతరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## మందకృష్ణను కలిసిన పుట్ట

హసన్ పర్తి, ఆగష్టు 25, ప్రభాతవార్త:



మాదిగల వర్గీకరణ ధ్యేయంగా 30 ఏళ్ల పాటు అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగను, ఎంఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట రవి మాదిగ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించాడు. ఈ సందర్భంగా పుట్ట రవి మాదిగ మాట్లాడుతూ.. ఒక కుల సంఘం ఉద్యమాన్ని 30 ఏళ్ల పాటు మొక్కవోని ధైర్యంతో, ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చిన పట్టు విడవకుండా వర్గీకరణ సాధించిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను, ప్రజాస్వామ్య యువతంగా సాధించుకున్నప్పుడే ఆ ప్రజాస్వామ్యానికి వెలుగు ఉంటుందని గ్రహించి, అంబేద్కర్ మార్గంలో మాదిగల ఏబిసిడిల వర్గీకరణ సాధించాడని, అందుకు ప్రతి మాదిగ బిడ్డ గర్వంతో మందకృష్ణ మాదిగను కొనియాడాలని సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్‌ల పంపిణీ వినియోగించుకోండి

**-ఎర్రోళ్ల చైతన్య**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండలంలోని కోతుల నడుమ గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు సీఎం సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) నుండి వచ్చిన చెక్కులను చిర రేణుక భర్త లక్ష్మీనారాయణకు రూ.55వేల చెక్కును అందజేసినట్లు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని, రుణమాఫీ ఉచిత బస్సు, ఉచిత కరెంటుతో పాటు వివిధ రకాలైన సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి మొగిలి, శ్రీపతి తిరుపతి, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై రాజ్ కుమార్

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో ఉన్న స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన రౌడీషీటర్లను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్‌కుమార్ వారితో మాట్లాడుతూ.. గ్రామాల్లో నిశ్శబ్ద వాతావరణం ఏర్పాటు చేసుకోవాలని, రాబోయే రోజుల్లో గణపతి ఉత్సవాల్లో భాగంగా ఎలాంటి అలజడులు జరగకుండా ఉండాలని, అలాంటివి జరుగుతే శాఖపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకొని జైలుకు పంపిస్తామని ఈ సందర్భంగా వారితో అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజ్ కుమార్‌తోపాటు హెడ్ కానిస్టేబుల్ విటల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో 19వ వార్డు

**-కనీస సౌకర్యాలు**

**కల్పించాలని కాలనీవాసుల నిరసన**

మహబూబాబాద్,ఆగస్టు25,ప్రభాతవార్త

మున్సిపాలిటీ చైర్మన్ ప్రాతినిధ్యం వహించే 19వ వార్డులోని కన్నన్న కాలనీ, కవిత కాలనీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, వార్డు కన్వీనర్ చిదిరాల జ్ఞానేశ్వర్‌లు అన్నారు. సిపిఐ వార్డు బాట, ప్రజామాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19వ వార్డులోని పలు కాలనీల్లో ఇంతవరకు సీసీరోడ్లు వేయలేదన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ బురదమయం అయ్యాయని దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీధిలైట్లు లేకపోవడంతో



రాత్రి అయితే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నడువాల్సి వస్తుందని వాపోయారు. దోమలు విపరీతంగా పెరిగిపోయాయని వాటి నిర్మూలనకు ఫాగింగ్ చేయాలన్నారు. రోడ్డుకు ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తక్షణమే తొలగించాలన్నారు. కాలనీలో ఇల్లు కట్టుకున్న వారికి 58జీవో కింద ఇంటి నెంబర్లు ఇవ్వాలన్నారు. కాలనీల్లో అభివృద్ధి పనులు చేయాలని లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రమేష్, నాగార్జున, జాని, ప్రవీణ్‌రెడ్డి, యాకయ్య, బిచ్చ, రాజు, రాజేష్, మహేష్, వెంకటమ్మ, సరోజ, ఉపేంద్ర, మాధవి, గోపి, బంటి, పండు, లక్కి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అడహక్ కమిటీ ఎన్నిక

మహబూబాబాద్,ఆగస్టు25,ప్రభాతవార్త



జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలో బోధిస్తున్న టీచర్లు ఆదివారం జిల్లా అడహక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా గండు మురళి, ప్రధాన కార్యదర్శిగా చేపూరి రవి, కోశాధికారిగా మాశెట్టి రాంబాబు, ఉపాధ్యక్షులుగా కావటి లక్ష్మణ్, ఎ.రాజశేఖర్, ఎస్.కె గౌస్‌పాష, సుధాకర్, సంయుక్త కార్యదర్శులుగా జి.అశోక్, కుమార్, యాకయ్య, సోషల్ మీడియా కన్వీనర్‌గా శరత్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గండు మురళి మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికై నిరంతరం శ్రమిస్తానని, ప్రైవేట్ టీచర్లకు ఏ ఇబ్బంది కలిగిన వారి వెన్నంటు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు రాజ్యస్థాపనే కిసాన్‌పరివార్ లక్ష్యం

**-కిసాన్ పరివార్ సిఈవో డాక్టర్ వివేక్**

కురవి,ఆగస్టు25,ప్రభాతవార్త



రైతు రాజ్యస్థాపనే కిసాన్‌పరివార్ లక్ష్యం అని కిసాన్‌పరివార్ సిఈవో డాక్టర్ వివేక్ అన్నారు. ఆదివారం కిసాన్‌పరివార్ సీరోలు, కురవి మండలాల ఇంచార్జ్‌లు విష్ణునాయక్, భీమానాయక్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిసాన్‌పరివార్ అధినేత భూపాల్‌నాయక్ ఇచ్చిన పంచసూత్రాల హామీ ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు. అనంతరం చింతపల్లి టోల్‌ప్లాజా సమీపంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, హరిబాబు, వెంకన్న, వెంకటేశ్వర్లు, గణేష్, రామ్మూర్తి, శంకర్ పాల్గొన్నారు.

## ఆనాడు గురువులు నేర్పిన విద్యాబుద్ధులే మాకు శ్రీరామ రక్ష

**-ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

మరిపెడ,ఆగస్టు25,ప్రభాతవార్త

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా ఆదివారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని కరుణ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మాదిరిపురం గ్రామంలోని మిషన్ హైస్కూల్‌కు చెందిన 1999-2000 పదోవ తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వవిద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించి గత జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఆనాడు గురువులు నేర్పిన విద్యాబుద్ధులే మాకు శ్రీరామ రక్ష అంటూ పూర్వ విద్యార్థులు గురువులను కొనియాడారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలను నెరమరువేసుకున్నారు. అనంతరం ఆనాడు చదువు చెప్పిన గరువులను శాలువాలు, మెమోంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరుసమాజంలో మంచిపేరు సాదించి పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు ప్రేమలత, ఉష, కనికర దాను, క్రిస్టఫర్, పూర్వ విద్యార్థులు బుచ్చిరెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, వెంకన్న, అశోక్, రమేష్, అశోక్, భగవాన్, రామన్న, కృష్ణ, రాణి, విజయశాంతి, కళ్యాణి, రెహానా, రాజ్యలక్ష్మి, రాధిక, పుష్ప, సౌజన్య, లావణ్య, వసంత, సునిత, ప్రభ తదితరులు పాల్గొన్నారు.



## బిసిలకు ఎంపి,ఎమ్మెల్యే రిజర్వుడు స్థానాలు కేటాయించాలి

**-జాతీయ బిసిసంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు25,ప్రభాతవార్త




బిసిలకు చట్టసభల్లో రిజర్వుడు ఎంపి, ఎమ్మెల్యే స్థానాలు కల్పించాలని జాతీయ బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు డిమాండ్ చేశారు. ఆదివారం బిందెవ్వరి ప్రసాద్ బిపి మండల్ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లకు ఆద్యుడైన బిపి మండల్ తన లక్ష్యసాధనలో ముఖ్యమంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తన జీవితాంతం వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటాలు చేశారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచిన బిసిలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బిసిలను అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రభుత్వాలు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధరి బాలరాజు, గంధసిరి వేణు, దూదిమెట్ల మోహన్‌రావు, తాళ్లపల్లి కమలాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి మెపా చేయూత

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన గొర్రె శారద కుమారులు గొర్రె వినయ్ అజయ్‌లు నివాసం ఉంటున్న ఇల్లు కరెంట్ షాట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైనది. విషయం తెలుసుకున్న మెపాటీజీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బాధితుల ఇంటి నిర్మాణ ఖర్చుల నిమిత్తం రూ.25వేలు దాతల సహకారంతో సేకరించారు. ఈ మొత్తాన్ని దివారం మాదన్నపేట గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ముదిరాజ్ జాతి బిడ్డలను మెపా ఎల్లవేళలా సహకారం అందిస్తుందని అన్నారు. గొర్రె శారద పిల్లలకు ఉద్యోగం ఇప్పించే బాధ్యత తీసుకుంటుందని, జాతి ఐక్యత అభివృద్ధి కోసం గ్రామంలోని ముదిరాజ్ యువత ముందుకు రావాలని కోరారు. డొనేన్స్ అందించిన దాతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన మెపా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, రాష్ట్ర నాయకులు బోనాల రమేష్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## హిందూ సమాజాన్ని సంఘటితం చేయడమే విశ్వహిందు పరిషత్ లక్ష్యం

మహబూబాబాద్,ఆగస్టు25,ప్రభాతవార్త



హిందూ సమాజాన్ని సంఘటితం చేయడమే విశ్వహిందూపరిషత్ లక్ష్యం అని బజరంగ్ దళ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ శివరాములు అన్నారు. విశ్వహిందూ పరిషత్ షష్టాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అనంతాద్రి ఆలయ ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో మొట్టమొదటిసారిగా ఈ వేడుకలు జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. హిందూ సమాజంపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టడం, యువకులను సంస్కారంగా తీర్చిదిద్దడం, దేశభక్తులుగా తయారుచేయడంలో విశ్వహిందూపరిషత్ తోడ్పాటు అమోఘం అన్నారు. కుల వివక్ష అనే తేడా లేకుండా అన్ని హిందూ కులాలు ఒక్కతాటిపైకి వచ్చి హిందూ సమాజాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. విశ్వహిందూపరిషత్ జిల్లా అధ్యక్షునిగా కృష్ణమోహన్, కార్యదర్శిగా నరేష్, కోశాధికారి దొంతోజు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాడుగుల వెంకటేశ్వర్లు, కమలాకర్, సంతోష్, దిలీప్, లక్ష్మినర్సింహరావు, సురేష్, బాలాజి తదితరులు పాల్గొన్నారు. అర్చక పురోహిత జిల్లా అధ్యక్షునిగా విజయ్‌కుమార్ బాద్యతలు స్వీకరించారు.

## నేడే శ్రీకృష్ణజన్మష్టమి

మహబూబాబాద్,ఆగస్టు25,ప్రభాతవార్త



శ్రీ కృష్ణ జన్మష్టమిని ప్రతియేటా శ్రావణమాసం కృష్ణపక్షం ఎనిమిదవ రోజును జరుపు కుంటారు. శ్రీకృష్ణ జన్మదినం యాదవులు ప్రత్యేక వేడుకగా నిర్వహించుకుంటారు. ఈ రోజున ఉట్టికొట్టె పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ పర్వదినం సందర్భంగా చిన్నారులు శ్రీకష్ణుని వేషాధారణలు, బాలికలు గోపికమ్మల వేషాధారణలతో అలరిస్తారు. శ్రీకృష్ణ జయంతిని గోకులాష్టమి అని కూడా పిలుచుకుంటారు.

# ఆకేరువాగులో పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు 6

**కార్యాలయానికి చేరినవి**

**3 మాత్రమేనా 2..?**

**ఇసుక ట్రాక్టర్లపట్టుకుని**

**లెక్కతప్పిస్తున్న వైనం మా..!**

**బాద్యులు ఏవ్వరు ?**



*నెల్లికుదురు,ఆగష్టు 25, ప్రభాతవార్త*

మండలంలో అక్రమ ఇసుక దందా కొనసాగుతునే ఉంది,మండలంలోని ఆకేరువాగు శివారునుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను అరికట్టడానికి పోలీస్,రెవిన్యుశాఖలు ఆదివారం సంయుక్త దాడులను నిర్వహించారు.ఈ క్రమంలో అక్రమ ఇసుకను తరలిస్తున్న 6ట్రాక్టర్లను గుర్తించి పట్టుకున్నారు.ఆ ట్రాక్లర్లను తహశీల్దార్ కార్యాలయానికి తరలిస్తున్న క్రమంలో వాగులోనే ఒక్క ట్రాక్టర్ టైర్లలో గాలిని తీసి అట్టి ట్రాక్టర్‌ను తహశీల్దార్ కార్యాలయానికి పోకుండా అక్కడే నిలిపివేశారని,మరో రెండు ట్రాక్టర్లను తహశీల్దార్ కార్యాలయానికి తీసుకెళ్తున్న మార్గమద్యలోనే తప్పించారని అనేది బహిరంగా ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇవీన్న పోనూ 3ట్రాక్టర్లను తహశీల్దార్ కార్యాలయానికి తీసుకుని పోయి కార్యాలయం వద్ద ఉంచుతే అక్కడినుండి కూడ మరోట్రాక్టర్‌ను తరలించారని ఇలా అధికారులే ప్రజలు చూడటానికి పట్టుకున్నట్లు పట్టుకుని తారుమారు చేస్తు పోతే దాడులు ఎందుకు,పట్టుకునేది ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు? 6ట్రాక్టర్లు పట్టుకుని 3 నుండి 2ట్రాక్టర్లే తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొవడానికి కారణాలు ఉన్నతాధికారులు గుర్తించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## దాట్ల పెద్దమ్మతల్లి గుడికి విరాళం రూ.40116

*దంతాలపల్లి,ఆగష్టు 25, ప్రభాతవార్త*

మండలంలోని దాట్ల గ్రామంలో నిర్మిస్తున్నటువంటి పెద్దమ్మతల్లి గుడికి దాట్ల చెగువీర యూత్ అసోసియేషన్ రూ.40116ను విరాళంగా అందచేశారు.ఈ సందర్భంగా చెగువీర యూత్ సభ్యులు చిదర వెంకటరమణ,చిత్తలూరి నవీన్,చిట్యాల నవీన్,గుండగాని హరీష్,బోర శ్యామ్,కొమ్మినేని యాకాంత్,పొడిశెట్టి ప్రవీణ్,గుజ్జ ధర్మారావు,ఏర్పుల లింగస్వామి,బందారపు సురేష్,యాసరపు ప్రసాద్,వీరబోచిన కమల్,బోడపట్ల రాజశేఖర్,మహేష్,లక్ష్మన్,రవివర్మలతోపాటు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వెంకన్న సభ్యులు జనార్ధన్, బిక్షం, దేవేందర్ ,వెంకటయ్య,ఉప్పలయ్య,యాకన్న,అనీల్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మతల్లికి బోనమెత్తిన బైండ్లకులస్తులు

*గార్ల, ఆగష్టు25 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఇంధిరానగర్ కాలనికి చెందిన బైండ్ల కులస్తులు భక్తిశ్రద్దలతో ముత్యాలమ్మ తల్లికి బోనమెత్తారు. ప్రతియేటా శ్రావణమాసంలో ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఆనవాయితీలో భాగంగా ఆదివారం మహిళలు, ఆడపడుచులు కులపెద్దల ఆదేశాల మేరకు అమ్మవారికి బెల్లంతో పాయాసాన్నం వండి తయారు చేసిన బోనంకుండకు మామిడి, వేపమండలు, పసుపుకుంకుమలతో అలంకరించి మహిళలు నెత్తిమీదభూని డిజే పాటలు, డప్పుచప్పుళ్ళు పూనకాలతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి బోనంసమర్పించి మొక్కులు సమర్పించి, పిల్లపాపలు, పశుసంపద, పాడిపంటలు పచ్చగా పండి సుఖసంతోషాలతో కుటుంబాలు కలకళలాడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈకర్యక్రమంలో కులసంఘం పెద్దలు గంగుల చిన్నవెంకటేశ్వర్లు, గంగుల నర్స య్య, కులస్తులు వల్లపుదాసు ఉప్పలయ్య, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, గంగుల సురేష్, తిమ్మిడి వంశీ, కందుకూరి లక్ష్మణ్, గంగుల అశోక్, గంగుల భద్రయ్య, గంగుల వెంకన్న, మహిళలు జ్యోతి, సునీత, ఊర్మిళ, స్వరూప, వసంత, సరిత, పిల్లలు, చిన్నారులు, యువత, తదితరులున్నారు.

## ప్రజాసేవే మా ధ్యేయం

**-పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్**

*శాయంపేట, ఆగష్టు 25, ప్రభాతవార్త*



శాయంపేట మండల పోలీస్ పరిధిలో ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు నివారణ చర్యలు చేపడుతున్న ప్రజాసేవ మా ద్యేయమని పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ అన్నారు. మండల పోలీస్ పరిధిలో తరహాపూర్, కొత్తగట్టు, సింగారం జాతీయ రహదారిపై గుంతలు పడడంతో తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలు నివారించేందుకు తమ వంతుగా శాయంపేట పోలీసులు ఆదివారం గుంతలను పూడ్చారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం జరిగిన స్థలాన్ని పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ పరకాల రూరల్ సిఐ రంజిత్‌రావు పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పోలీసుల ఔదార్యంపై ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. శబాష్ పోలీస్ అంటున్నారు. పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, శ్రీధర్, హోంగార్డు నరేష్, రాజు, పాల్గొన్నారు.

## ధ్వజస్థంభ పున:ప్రతిష్టకు భాగస్వాములు కావాలి

*గార్ల, ఆగష్టు25 ప్రభాతవార్త:*



గార్లమండల మర్రిగూడెం గ్రామసమీపంలో కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా వెలసిన భూదేవి శ్రీదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయ ద్వజస్థంభ పున:ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా భాగస్వాములై విజయవంతం చేయాలని దేవాలయ పున:నిర్మాణం, ఆలయఅభివృద్ధి దాత ఎన్ఆర్ఐ మండల పరిధజ రాంపురం గ్రామానిఇక చెందిన పులిప్రమీలరెడ్డి కోరారు. ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమం ముగించుకొని ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమే మాట్లాడారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ఆనాడు అనారోగ్యం పాలైన మేము ఎన్ఆర్ దంపతులం పులి గోపాల్‌రెడ్డి, ప్రమీలరెడ్డి,లకి వేటవెంకన్న ఆశీసులతో ప్రాణభిక్షకు నోచుకున్నామని, అందకు ఆలయ పున:నిర్మాణం, అభివృద్ధికి 1కోటి5లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించి పున:నిర్మాణం గావించడం జరిగిందన్నారు. ఆలయ ద్వజస్థంభ పున:ప్రతిష్టకు మరల 10లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఆలయ ద్వజస్థంభ పున:ప్రతిష్టకు ఆలయ అర్చకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, మాతో పాటు ఆలయ అభివృద్ధికి సహకరిస్తు సుదూర ప్రాంతాల నుండి మహోత్సవ కార్యక్రమానికి హజరుకాగా స్థానిక ప్రజలు సహకరించకపోవడంతో నిరాశకు గురికావడం జరిగిందని, ద్వజస్థంభ పునర: ప్రతిష్ట కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందని ఒక మహోత్తర కార్యక్రమం వాయిదా పడటం బాధవేసిందని అన్నారు. ఈకార్యక్రమం విజయవంతానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, ప్రజాప్రతినిధులు, తప్పక సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు, రామాయణం అచ్యూతానందస్వామి, తదితరులున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గండ్ర

*శాయంపేట, ఆగష్టు 25, ప్రభాతవార్త*

మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన అల్లం శంకర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెంది. విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దూదిపాల బుచ్చిరెడ్డి, తరహాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రేణుకుంట్ల సదయ్య, తహరపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి నిమ్మల రమేష్, మాజీ సర్పంచ్ జిన్న రాజేందర్, మాజీ సర్పంచ్ లోకలబోయిన సమ్మయ్య, కానుగంటి సదానందం, చిందం రవి, వలి హైదర్, మారపల్లి కట్టయ్య, గాజర్ల అమర్, చందనాల సునీల్, మల్లారెడ్డి, పైడి అల్లం, దిలీప్, పాల్గొన్నారు.

**తొర్రూరు వార్త**

## మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

*నర్సింహులపేట,ఆగష్టు 25, ప్రభాతవార్త*



డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచంద్రునాయక్ సహకారంతో మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ అన్నారు.ఆదివారం మండలంలోని రూప్లా తండ గ్రామపంచాయతీలో కాంగ్రేస్ పార్టీ నూతన గ్రామపార్టీని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామశాఖ అధ్యక్షులుగా గుగులోతు వీరన్న,ఉపాద్యక్షులుగా జాటోతు మోహాన్,లకావత్ శ్రీను,కార్యదర్శిగా రాజేష్,ఎస్టీసెల్ అధ్యక్షులుగా గుగులోతు సురేష్‌నాయక్,యూత్ అద్యక్షులుగా సతీష్,సోషల్‌మీడియా సభ్యులుగా రమేష్,బూత్ అద్యక్షులుగా నరేష్‌ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలంలో కాంగ్రేస్ పార్టీ బలోపేతం కోసం గ్రామగ్రామాల గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షులు రమేష్,మండల ఎస్టీసెల్ అధ్యక్షులు దస్రునాయక్,పార్టీ నాయకులు లచ్చునాయక్, నగేష్, శ్రీను,హేమ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి గ్రామ పంచాయతీ సిబ్బంది మృతి

*చిన్నగూడూరు,ఆగష్టు25,ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని తుమ్మిడిచెరువులో పడి మండలకేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది గంగరబోయిన యాకయ్య(65) మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే ఈ నెల 23న సాయంకాలం సమయంలో చెరువులో చేపలు పట్టడానికి వెళ్లగా కాళ్లకు వల చుట్టుకోవడంతో చెరువులో పడి మృతిచెందాడు. మృతునికి బార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఝూన్సీ తెలిపారు.

## కాంగ్రెస్ చిన్నగూడూరు మండల కార్యదర్శిగా రాజు

*చిన్నగూడూరు,ఆగష్టు25,ప్రభాతవార్త*



మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన దాసరి రాజును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటిలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా తనవంతు కృషిచేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రునాయక్, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, సీనియర్ నాయకులు రావుల రామిరెడ్డి, మారబోయిన వెంకటేశ్వర్లు, మండల, గ్రామ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సంపేటలో దొంగల హల్‌చల్

## రూపాయలు పదిలక్షల నగదు ఆబరణాల అపహరణ

*నర్సంపేట, ఆగష్టు 25, ప్రభాతవార్త*

పట్టణంలో శనివారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించి ఓ ఇంట్లో చొరబడి రూ.10లక్షల57వేల నగదుతో పాటు బంగారం వెండి నగలు దోచుకెళ్లారు. వివరాల్లోకి వెళితే నల్లబెల్లి మండలం కాకతీయ బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ మైలవరపు కమలాకర్‌రావు నర్సంపేటలోని వరంగల్ రోడ్డు వివేకనంద కాలనీలో నివాసం ఉంటున్నాడు. కమలాకర్‌రావు వ్యక్తిగత పనినిమిత్తం శనివారం హైదరాబాద్‌కు వెళ్లి తెల్లవారు జామున రెండు గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్నారు. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఇంటి ప్రధాన గేటు నిలిచి తెరిచి ఉండటంతో అనుమానం వచ్చి ఇంట్లోకి పోయి చూడటంతో ఇంట్లో ఉన్న బీరువాను ధ్వంసం చేసి అందులో ఉన్న



రూ.10లక్షల 50వేల నగదులో పాటు 8 తులాల బంగారు ఆబరణాలు, కొలో వెండి ఎత్తుకు పోయినట్లు నిర్ధారించుకొని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆదివారం ఉదయం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీమ్‌తో దర్యాప్తు చేస్తున్నారు.

# భారీగా నల్లబెల్లం పట్టివేత

## డిసిఎం, ఆటో, ద్విచక్రవాహనాలు సీజ్

## 8మందిపై కేసు నమోదు

*గూడూరు, ఆగష్టు 25, ప్రభాతవార్త*



గూడూరు మండలంలో ఆదివారం ఎక్సైజ్ పోలీసులు పెద్ద మొత్తంలో నల్లబెల్లం, పటిక పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా నుండి ఆరు టున్నుల నల్లబెల్లం, రెండు క్వింటాళ్ల పటికను అక్రమంగా తరలించి దిగుమతి చేస్తున్న క్రమంలో ఎక్సైజ్ పోలీసులు చాకచక్యంగా దాడులు నిర్వహించి పట్టుకున్నారు. నల్లబెల్లాన్ని చిత్తూరు నుండి తెచ్చిన ఐషర్ వ్యాన్‌తో పాటు బెల్లం దిగుమతి చేసిన ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి తరలించేందుకు ఉపయోగించిన ఒక ఆటో, రెండు ద్విచక్రవాహనాలను కూడా వారు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వ్యాన్ డ్రైవర్, క్లీనర్‌తో పాటు అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తులను కలిపి మొత్తం 8 మందిపై కేసు నమోదు చేసి వారిని అదేరోజు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని చిల్లగండితండా, దుబ్బగూడెం ప్రాంతాల్లో నల్లబెల్లం డంప్ చేస్తున్నట్లుగా సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు ఆదివారం ఉదయం ఆ ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. చిత్తూరు నుండి ఒక ఐషర్ వ్యాన్‌లో 6 టన్నుల నల్లబెల్లం, 2 క్వింటాళ్ల పటిక మండలానికి తరలించి ముందుగా బొద్దుగొండ శివారు చిల్లగండితండాలో 30 బస్తాలు డంప్ చేసిన రవాణాదారులు అక్కడి నుండి గోవిందాపురం సమీపంలోని దుబ్బగూడెం గ్రామానికి వెళ్లారు. అప్పటికే సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు నేరుగా దుబ్బగూడెం వెళ్లి నల్లబెల్లాన్ని పట్టుకున్నారు. అప్పటికే దింపిన కొన్ని బెల్లం బస్తాలను తండాలకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన రెండు ద్విచక్రవాహనాలను బెల్లం బస్తాలతో సహా స్వాధీనం చేసుకున్నారు. అంతకు ముందు చిల్లగండితండాలో బెల్లం డంప్ చేసిన విషయం తెలుసుకున్న ఎక్సైజ్ పోలీసులు అక్కడికి కూడా వెళ్లారు. దింపిన 30 బస్తాల బెల్లాన్ని ఆటోలో తరలిస్తుండగా పట్టుకున్నారు. వాహనాలను, బెల్లం, పటికను, అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తులను గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసారు. ఈ సందర్భంగా సిఐ భిక్షపతి మాట్లాడుతూ ఈ దాడుల సందర్భంగా ఆ గ్రామాలలో 60 లీటర్ల గుడుంబా కూడా పట్టుకున్నట్లు తెలిపారు. ఈమేరకు బెల్లం అక్రమ రవాణా చేసిన కడపకు చెందిన ఐషర్ వ్యాన్ డ్రైవర్, క్లీనర్ మీసాల వెంకటరమణ, డెరంగుల శివకుమార్‌లతో పాటు రవాణాకు పాల్పడిన వ్యక్తులు కొమ్ముగూడెంకు చెందిన భూక్య బావుసింగ్, లైన్‌తండాకు చెందిన బానోతు దేవ్‌సింగ్, అజ్మీరా సూర్య, దుబ్బగూడెంకు చెందిన అజ్మీర చిన్న, లక్ష్మణ్‌తండాకు చెందిన లావుడ్య బాలు, చిల్లగండితండాకు చెందిన గుగులోతు జ్యోతిలపై కేసు నమోదు చేసి అందులో ఏడుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. పంచనామా అనంతరం వారిని ఆదివారం సాయంత్రం మహబూబాబాద్ కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ రాజేశ్వరితో పాటు సిబ్బంది పాల్గొన్నట్లు సిఐ తెలిపారు.

# పండుగ వేళ మల్లూరులో విషాదం

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బూడిదైన ఇల్లు

## కట్టు బట్టలతో రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబం

*మంగపేట ఆగష్టు25, ప్రభాతవార్త*



మంగపేట మండలంలోని కొత్త మల్లూరుకు చెందిన రెబ్బన రాములు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. నిరుపేద కుటుంబం కావడంతో కట్టు బట్టలతో వీధిన పడ్డారు. భోనాలవేళ కొత్త మల్లూరులో విషాదం అలముకుంది. కుటుంబ సభ్యుల రోధనలు అక్కడి వారిని కలసివేశాయితెలంగాణాలో శ్రావణమాసంలో భోనాలకు ప్రత్యేకత ఉంది. ఈమాసం చివరి ఆదివారం కావడంతో కొత్త మల్లూరులో గ్రామ దేవతకు భోనాలు పెట్టాలని గ్రామంలోని మహిళలు అంతా భోనాలు నెత్తిన పెట్టుకుని రోడ్డుకు చెరుకున్నారు. రాములు భార్య రమ కూడా అందరిలాగే భోనం ఎత్తుకుని రోడ్డుకు చేరుకుని అందరితో కలిసి వెళ్ళే క్రమంలో ఇంటిలో ఒక్క సారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో ఇంటిలో ఉన్న వస్తువులు, బట్టలు, వంట



సామాగ్రి, సామాన్లు పూర్తిగా కాలి పోయాయి సుమారు 1.5లక్షల వరకు ఆస్థి నష్టం జరిగిందని వారి కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. ఇంటిలో నుండి పొగలు రావడంతో గ్రామంలో అందరూ పరుగులు తీయడంతో అప్పటికే మంటలు ఎగిసి పడుతున్నాయి. రాముల దంపతులు, గ్రామస్తుల కళ్ళమందే ఇల్లు పూర్తిగా కాలి బూడిదైంది. కల్లముందే ఇల్లు కాలి పోవడంతో వారు కన్నీరు మున్నీరుగా విలపించారు. వారి బాద చూసి గ్రామస్తులు కన్నీరు పెట్టుకున్నారు. రాములు నిత్యం కూలి పనులు చేసుకునే వాడని భార్య కూడా వ్యవసాయ పనులకు వెళ్ళి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారని తెలిపారు. రాములు నిరుపేద కుటుంబం కావడంతో అతని కుటంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

# సైబర్ నేరాలపై అవగాహన

## -అనుమానితుల నుండి వేలిముద్రల సేకరణ

*కాళేశ్వరం, ఆగష్టు 25, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ సైబర్ నేరాలపైన కాళేశ్వరంలోని పలు చోట్ల అవగాహన కల్పించారు. బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమా నిబంధనల గురించి వివరించారు. ప్రతి వాహనదారుడు వాహన పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మహారాష్ట్ర చత్తీస్‌గడ్ ప్రాంతాల నుండి తెలంగాణలోని పలు ప్రాంతాల్లోకి వెళ్తున్న అనుమానిత వ్యక్తుల నుండి వేలిముద్రలు ద్వారా చెక్ చేసి వదిలేసారు. సైబర్ నేరాలకు గురికాకుండా ప్రతి ఒక్కరు 1930 నెంబర్ అందుబాటులో ఉంచుకోవాలని ఎస్ఐ చక్రపాణి తెలిపారు. వారివెంట సివిల్ పోలీసులు ఉన్నారు.

# ఫేక్ నెంబర్ ప్లేట్‌తో ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత...

*ములుగు క్రైమ్ (వెంకటాపురం), ఆగష్టు 25, ప్రభాతవార్త :*




ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, ఎదిర పంచాయితీ ఒంటి చింతలగూడెం ఇసుక ర్యాంపు నుండి ఒక నెంబర్ గల లారీకి డి.డి. తీసి మరొక లారీకి ఫేక్ నెంబర్ ప్లేట్ తగిలించి ఇసుక తరలించుకు పోతుండగా విశ్వసనీయ సమాచారం మేరకు వెంకటాపురం పోలీసులు శనివారం రాత్రి వెంకటాపురం శివారు శివాలయం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఫేక్ నెంబర్ ప్లేట్ ఇసుక లారీ పట్టుబడింది. ఈ మేరకు వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బండారు కుమార్, వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావులు మీడియాకు ఫేక్ నెంబర్ ప్లేట్ ఇసుక లారీ కేసు వివరాలను, ఆదివారం సాయంత్రం మీడియాకు విడుదల చేశారు. పోలీసుల కథనం ప్రకారం టీఎస్ఓ 8 యు జి 2229 లారీకి డిడి తీశారు. ఆ నెంబర్ లారీకి బదులుగా ఫేక్ నెంబర్ ప్లేట్‌తో లారీని లోడ్ చేయించుకొని తరలించకపోతున్నట్లు టిఎస్ఎండిసి అధికారుల నుండి వెంకటాపురం పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు వెంకటాపురం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బి. కుమార్, ఎస్సై కె.తిరుపతిరావు పోలీస్ సిబ్బంది వెంకటాపురం శివాలయం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఫేక్ నెంబర్ ప్లేట్‌తో గల ఇసుక లారీ పట్టుబడింది. టిఎస్ఓ 6 యు.సి. 9189 నెంబర్ గల ఇసుక లారీ నీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నేనావత్ సురేష్, పట్టావత్తు శ్రవణ్ అను ఇరువురు వ్యక్తులపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎదిర ఒంటి చింతలగూడెం నుండి ఫేక్ నెంబర్ ప్లేట్‌తో ఇసుక లారీ లోడింగ్ చేసుకొని వెంకటాపురం మీదుగా హైదరాబాద్ తరలిస్తున్నట్లు పోలీస్‌లకు సమాచారం అందింది. ఫేక్ నెంబర్ ప్లేట్ గల ఇసుక లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించికేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

# బీసీలు ఏకమై హక్కుల సాధనకై పోరాడాలి

**ప్రభాతవార్త- సుబేదారి:**

సమాజంలో వెనుకబడిన బీసీలు హక్కుల సాధన కోసం ఏకమై ఏకతాటిపైకి రావాలని బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్‌యాదవ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్‌లు అన్నారు. ఆదివారం కాజీపేట ప్యారడైజ్ ఫంక్షన్‌హాల్‌లో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వరంగల్ కన్వీనర్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ ఆధ్వర్యంలో బీసీల సమరశంఖారావ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ మండల్ మనవడు సురాజ్‌మండల్ యాదవ్, శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ తీన్మాన్‌మల్లన్న, మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూధనచారి, మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, డా.వినయ్‌కుమార్ హాజరై మాట్లాడారు. బీసీలు ఏమై హక్కుల సాధనకై పోరాడాలని బీసీ మండల్ మనువడు ప్రొఫేసర్ సురాజ్ యాదవ్ అన్నారు. ఎస్సీ, మైనార్టీ చివరకు ఈడబ్ల్యూఎస్ వారికి సైతం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. కానీ బీసీ జనాభా లెక్కించారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాట్లాడవని అన్నారు. కాంగ్రెస్ బీసీ కులగణన అనడం సంతోషమని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ సైతం బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కానీ గత పదేండ్లలో యూనివర్సిటీలను నిర్వీర్యం చేసింది అన్నారు. స్కాలర్‌షిప్‌లను రద్దు చేసిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను కార్పొరేట్ పరం చేస్తున్నాయి. కంఏద్రంలోని బిజెపి ప్రభుత్వ హయాంలో నీట్, అగ్నివీర్, ఈడబ్ల్యూఎస్ వంటి ఎన్నో కోట్ల కుటుంబాలను ప్రభావితం చేశాయని, వాటిపై పోరాటం చేయాలని కోరారు. బీసీల జనగణన చేపట్టాలని, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలనానరు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఆప్‌కి బార్ బీసీ సర్కార్ సాకారం కోసం బీసీలందరు కొట్లాడుదామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బీసీలు రాజ్యాధికారం కోసం కొట్లాడాలని కోరారు. నాకు బీసీలే ముఖ్యమని అన్నారు. బీసీల కులగణనకు కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందని, రాహుల్‌గాంధీ మాటిచ్చారని తెలిపారు. ఓరుగల్లు నుంచి బీసీ ఉద్యమం ఉదృతం కావాలని కోరారు. బీసీల చైతన్యమై రాజకీయంగా ఎదగాలని చట్టసభల్లో బీసీలు భాగస్వామ్యం పెరగాలని ఆ వైపుగా మనమందరం కలిసి పోరాడదామని పిలుపునిచ్చారు. బీసీలు ఏకతాటిపైకి రావాలని, శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్ పిలుపునిచ్చారు. బీసీల రాజ్యాధికారం సాకారం

## ఆప్‌కి బార్ బీసీ సర్కార్ సకారం కోసం కొట్లాడుదాం

## బీసీలు ఏకతాటిపైకి రావాలి

## సురాజ్‌యాదవ్, తీన్మార్ మల్లన్న, బండ ప్రకాష్

కావాలంటే బీసీ జనగణన ఒక్కటే మార్గమని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం చట్ట సవరణల కంటే పాలకుల చిత్తవుద్ధి ముఖ్యమని అన్నారు. బీసీ కులాలన్ని ఏకమై బీసీ రిజర్వేన్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుండి బీసీ నినాదాన్ని బలోపేతం చేయాలని, మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనచారి కోరారు. బీసీ రిజర్వేషన్లు సాధించాలంటే గ్రామ, మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో బీసీ సంఘాలన్నీ ఏకమై ఉద్యమాన్ని నిర్మించాలని వివరించారు. బీసీ వాదాన్ని పెంపొందించి బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని ఎన్నికల్లో బీసీలు అధిక స్థాయిలో నిలబడి, విజయాలు పొందలేని కార్యచరణ రూరూపించించాలని, ఉద్యమ తరహాలో బీసీ వాదాన్ని ప్రజల్లో నింపాలని కోరారు. బీసీల్లో మొదలైందని అన్నారు.మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ బీసీ మండల జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న వారి అరెస్టులకు ఖండిస్తున్నామని అన్నారు. బీసీలందరు కలిసి రాజ్యాధికారం కోసం కొట్లాడుదామని అన్నారు. బీసీ కోసం పోరాడిన మహనీయుల చరిత్రను నేటి తరానికి తెలియజేయాలని సూచించారు. బీపీ మండల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. బీసీలు పార్టీలకు అతీతంగా కలిసి బీసీ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.





## తెలంగాణ ఉద్యమ నిర్మాతలకు ఘన నివాళి

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో హన్మకొండ చౌరస్తాలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహం దగ్గర తెలంగాణ ఉద్యమ నిర్మాతలు గద్దరన్నకు బియ్యల జనార్ధన్‌రవుకు జయశంకర్ సార్‌కు ఓరుగల్లు ట్రై సిటీ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో కొవ్వత్తులతో తెలంగాణ అమరులకు ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు, తెలగా ఉద్యమ మేధావి సోమ రామ్మూర్తి మాట్లాడుతూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన డిమాండ్‌కు న్యాయం జరగాలంటే ఉద్యమకారులను గుర్తించాలని, తెలంగాణ ఉద్యమంఓల పాల్గొన్న ఉద్యమకారులను, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గుర్తింపు కార్డులను, హెల్త్ కార్డులను ఇవ్వాలని ఇంటి స్థలాలను ఇచ్చి కాంగ్రెస్ నిజాయితీని నిరూపించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేషన్ కన్వీనర్ గోధుమల కుమారస్వామి, దేవేందర్‌రెడ్డి, దుర్గాదాస్, అంజన్, ఆనంద్, శ్రీనివాస్, ప్రవీణ్, నవీన్‌రాజు, రహీమున్నీసాబేగం, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

### ధర్మాన్ని రక్షించడమే శ్రీకృష్ణ పరమాత్ముని సందేశం

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**

కష్టసుఖాలను సమభావంతో స్వీకరిస్తూ, స్థితప్రజ్ఞతతో ముందుకు సాగాలని ద్వాపర యుగమైనా, కలియుగమైనా, సర్వకలాల్లోనూ శ్రీకృష్ణుడు చూసిన బాట సదా ఆచరణీయమణి ధర్మాన్ని రక్షించడమే శ్రీకృష్ణ పరమాత్ముని సందేశం అని నేటి సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న నేటి ప్రపంచానికి శ్రీకృష్ణ పరమాత్ముని కార్యాచరణ, తాత్వికత దారి చూపిస్తాయి. జీవన గమనంలో ఎన్ని సమస్యలు ఎదురైనా, ఎన్ని అవాంతరాలు



వచ్చినా, కష్టసుఖాలను సమభావంతో స్వీకరిస్తూ, అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచు కోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణ పరమాత్ముని జీవితం మనకు అందిస్తుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. శ్రీకృష్ణాష్టమి (ఆగస్టు 26)ని పురస్కరించుకొని మంత్రి కొండా సురేఖ ప్రకటన ద్వారా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఉపరాష్ట్ర పతిని కలిసిన అనుముల జనార్ధన్





**దుగ్గొండి, ఆగస్టు 25, ప్రభాతవార్త :**

మండల కేంద్రం జడ్పిహెచ్ఎస్ దుగ్గొండి పాఠశాలలో అనుముల జనార్ధన్ హింది ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించారన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ జులై 31న ఉద్యోగ విరమణ సందర్భంగా జనార్ధన్, విజయ దంపతులను ఎడ్లబండిపై కూర్చోపెట్టి విద్యార్థులు, గురువులు పాఠశాలకు తీసుకొని వెళ్లారు. దీన్ని టెలివిజన్‌లో చూసి మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్యనాయకుడు ట్విట్టర్‌లో అభినందనలు తెలిపారు. శనివారం హైదరాబాదర్‌కు మాజీ ఉపరాష్ట్ర పతి స్వగృహానికి కుటుంబ సభ్యులు కలిసి మెమోంటో శాలువాలతో ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞథలు తెలిపారు. కవిత్వం రాసి అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమారులు శ్రావణ్‌కుమార్, జశ్వంత్‌కుమార్, కూతురు గౌతమి, కళ్యాణ్, చక్రవర్తులు, కోడలు అపర్ణలు కలిశారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి : పలిమెల,మహదేవ్‌పుర్, గోరికొత్తపల్లి
జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, కొడకండ్ల
ములుగు : ములుగు టౌన్, ములుగు రూరల్,వెంకటాపుర్
మహబూబాబాద్ : డోర్నకల్, మహబూబాబాద్ టౌన్,
మహబూబాబాద్ క్రైం, పెద్ద వంగర, తొర్రూరు రూరల్

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364